


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :168 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 22 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :168 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 22 FEBRUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*

# వైయస్ జగన్ రైతులను కలిస్తే తప్పేంటి?

- మిర్చి యార్డుకు వెళ్లడం ఇల్లీగల్ యాక్టివిటీ అయితే... మ్యూజికల్ నైట్ కు వెళ్లడం ఏ యాక్టివిటీ?: బొత్స
- కూటమి ప్రభుత్వానికి రైతులంటే గౌరవం లేదన్న బొత్స
- జగన్ పర్యటన తర్వాతే మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిశాయని వ్యాఖ్య
- షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని విమర్శ



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వానికి రైతులన్నా, వ్యవసాయమన్నా గౌరవం లేదని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. తమ అధినేత జగన్ నేరుగా మిర్చి యార్డుకు వెళ్లి మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందిని అడిగి తెలుసుకున్నారని తెలిపారు. జగన్ పర్యటన తర్వాతే మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిశాయని చెప్పారు. జగన్ వెళితే కానీ మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలియలేదా? అని ప్రశ్నించారు. మిర్చి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి జగన్ వెళితే... ఆ పర్యటనను ఇల్లీగల్ యాక్టివిటీ అంటున్నారని మండిపడ్డారు. మరి మ్యూజికల్ నైట్ కు వెళ్లడం ఏ యాక్టివిటీ అవుతుందని ప్రశ్నించారు. మిర్చి యార్డుకు వెళ్లవద్దని ఎన్నికల కమిషన్ చెప్పలేదని అన్నారు.కోడి కత్తి కేసులో జగన్ హాజరుకాకపోతే కోర్టు నిర్ణయం తీసుకుంటుందని బొత్స చెప్పారు. భూ కుంభకోణాలపై వేసిన సిట్ నివేదికను ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని... రాజకీయాల్లో వ్యక్తిగత అజెండాలకు తావు లేదని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని తెలిపారు.

## అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం

- శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వలసవెళ్లిన వ్యక్తి
- వెదురుబుట్టలు, విసనకర్రలు తయారు చేసి అమ్ముతూ ఉపాధి
- హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ పోస్టును షేర్ చేసిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టును పంచుకున్నారు. ఓ వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నో ఏళ్ల కిందట హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే వెదురు బుట్టలు, విసనకర్రలు, కొబ్బరి ఆకులతో పలు ఉత్పత్తులు తయారు చేస్తూ జీవిస్తున్న వైనాన్ని హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ అనే సోషల్ మీడియా హ్యాండిల్ పోస్టు చేసింది.

వివరాలు 2లో..



## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు

- ఢిల్లీలో కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ తో రామ్మోహన్ సమావేశం
- ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు
- శివరాజ్ సింగ్ కు రైతుల కష్టాలు తెలుసన్న రామ్మోహన్ నాయుడు

పెన్ పవర్ డెస్క్: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిర్చి రైతుల అంశంపై నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. శివరాజ్ సింగ్ తో సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో సుదీర్ఘంగా

వివరాలు 2లో..

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

- గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై షర్మిల స్పందన
- రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలంటూ అభ్యర్థుల డిమాండ్
- ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న షర్మిల



పెన్ పవర్ డెస్క్:గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన

వివరాలు 2లో..

## జగన్ వస్తే గౌరవించుకోవద్దా? మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?

- చంద్రబాబు, రేవంత్, కాంగ్రెస్, బీజేపీల వల్ల తెలంగాణకు ద్రోహం జరిగిందన్న జగదీశ్ రెడ్డి
- ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని మండిపాటు
- కేసీఆర్ ను విమర్శించేందుకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తెలంగాణకు జరిగిన ద్రోహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలు బాధ్యులని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. నీటి వాటాల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి కనీస సోయి కూడా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించిన నీళ్లను ఏపీ తీసుకెళుతోందని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తిందని

వివరాలు 2లో..



## ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు, ఉచితాలపై మహారాష్ట్ర మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- రాయితీలు ఇచ్చుకుంటూ వెళితే ఆర్టీసీని నడపడం కష్టమవుతుందని వ్యాఖ్య
- మహిళలకు, వృద్ధులకు రాయితీ ఇస్తున్నామన్న రవాణా శాఖ మంత్రి
- ఈ పథకాలతో ఆర్టీసీకి రోజూ రూ.3 కోట్ల నష్టం వస్తోందన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు, ఉచితాలపై మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాయితీలు ఇచ్చుకుంటూ వెళితే ఆర్టీసీని నడపడం కష్టమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలోని ధారాశివ్‌లో ఆయన మీడియాతో

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

- ఇటీవల కుంభమేళాకు వెళ్లిన పవన్ కల్యాణ్
- భార్య, కుమారుడితో కలిసి పుణ్యస్నానం చేసిన పవన్
- మరో నటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి పోస్ట్



పెన్ పవర్ డెస్క్:ఇతరులను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదవు తున్నప్పటికీ... కొందరు మాత్రం తమ బుద్ధిని మార్చుకోవడం లేదు. తమకు నచ్చని వ్యక్తులపై అనుచిత పోస్టులు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఎక్స్ వేదికగా పెట్టిన పోస్ట్ కలకలం రేపుతోంది. కుంభమేళాలో తన భార్య అనా, కుమారుడు అకీరా నందన్, దర్శకుడు

వివరాలు 2లో..

## వంశీకి వెన్నుపూసలో సమస్య ఉంది... జైల్లో కిందపడుకోలేకపోతున్నాడు

- విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వల్లభనేని వంశీ
- జైల్లో వంశీని కలిసిన పేర్ని నాని
- ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి

పెన్ పవర్ డెస్క్:విజయవాడ జైల్లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వైసీపీ నేత పేర్ని నాని నేడు పరామర్శించారు. వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం జైలు బయటికి వచ్చిన పేర్ని నాని మీడియాతో మా ట్లాడారు. వంశీ జైల్లో బాగా ఇబ్బంది పడుతున్నాడని విచారం వ్యక్తం చేశారు. ఆరోగ్యం బాగా లేనందున జైల్లో కింద

వివరాలు 2లో..



## తెలంగాణ కాంగ్రెస్ లో బిగ్ వికెట్ డౌన్... కోనేరు కోనప్ప రాజీనామా

- గత ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప
- తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరైన ఫ్లై ఓవర్ ను ప్రభుత్వం రద్దు చేయడంతో అసంతృప్తి
- కాంగ్రెస్ పార్టీ దొంగల కంపెనీగా మారిందని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. సిర్పూర్ కాగజ్ నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇకపై ఏ పార్టీలో చేరబోనని, స్వతంత్రంగా ఉంటానని చెప్పారు. లోక్ సభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్

వివరాలు 2లో..



## ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా కాలేదు

### అతిషికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కౌంటర్

- ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని ఎద్దేవా
- ఒకరోజు కూడా గడవకముందే ప్రభుత్వంపై విమర్శలేమిటని ప్రశ్న
- తొలి కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్ భారత్‌ను అందుబాటులోకి తెచ్చామన్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:మా ప్రభుత్వం ఏర్ప డి ఒక్కరోజు కూడా గడవలేదని, కానీ అప్పుడే విమర్శలు చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ 15 ఏళ్లు,

వివరాలు 2లో..



## జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారు

- ప్రజలు రోడ్డు మీద నిలబెట్టినా జగన్ లో మార్పు రాలేదన్న రవీంద్ర
- జగన్ ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా
- ఎన్నికల కోడ్ ఉన్నా మిర్చి యార్డుకు వెళ్లారని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పై మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి విరుచుకుపడ్డారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెరలేపారని మండిపడ్డారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేస్తే పోలీసులు కేసు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలు ఊడదీసి రోడ్డు మీద నిలబెట్టినా జగన్ లో మార్పు రాలేదని అన్నారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో కూడా ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు.

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి.ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది.ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది.ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చేరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటిపైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది.ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లూ.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది.ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి.నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది.ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి.ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది.

కాబట్టి యూరప్‌కు సొంత సైన్యం అవసరమని చాలా మంది అభిప్రాయపడుతున్నారనీ.. ఇప్పుడు ఆ టైం వచ్చిందని జెలెన్స్కీ అన్నారు. యూరప్, అమెరికా మధ్య ఉన్న చిరకాల బంధం ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు. ఇక, శిక్షణా విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు సైన్యాన్ని పంపాలని యోచిస్తోందని.. ఇది నాటో దేశాలకు ప్రమాదమని హెచ్చరించారు.అయితే, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడంలో విఫలమైతే దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సి ఉంటుందన్నారు ప్రెసిడెంట్ జెలెన్స్కీ. అమెరికా సైనిక మద్దతు లేకుండా తమ దేశం రష్యాను ఎదుర్కోలేదని ఒప్పుకున్నారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో తమకు ట్రంప్, సైనిక సహాయాన్ని అపివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీలతో ఫోన్‌లో మాట్లాడారు., ఉక్రెయిన్ విషయంలో రష్యాతో శాంతి చర్చలకు సిద్ధపడిన ట్రంప్.. యూరప్‌ను రెచ్చగొట్టే విధంగా ఒక పనిచేశారు. శాంతి పరిష్కారంలో భాగంగా ఏ దేశాలు ఉక్రెయిన్‌కు దళాలను మోహరించడానికి సిద్ధంగా ఉంటాయి..? రష్యాపై ఆంక్షలను పెంచడానికి ఏ ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి..? వాటిలో ఇప్పటికే ఉన్న వాటిని మరింత కఠినంగా అమలు చేయడం వంటి ఆరు అంశాలపై ప్రశ్నలతో కూడిన ఒక పత్రాన్ని అమెరికా యూరోపియన్ మిత్రదేశాలకు పంపింది. అయితే, నాటోలో అమెరికా రాయబారిగా ఉన్న జూలియాన్ స్మిత్ దీనిపై స్పందిస్తూ.. ఇలాంటి సంక్లిష్టమైన దౌత్య పనికి సాధారణంగా వారాల తరబడి సమావేశాలు జరుగుతాయనీ.. ఇలా ప్రశ్నాపత్రాలు నింపినంత మాత్రాన పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదని అన్నారు.ఇక, పారిస్‌లో యూరప్ నాయకులు ఏది సాధించినా, ఉక్రెయిన్‌పై చర్చల్లో సీటు సాధించకపోతే.. అది యూరప్ సూసైడ్ చేసుకున్నట్లే అనుకోవాలి. ఇప్పుడు యూరప్ ముందున్న దారి? చివరి నిర్ణయం తీసుకోడమే. ముఖ్యంగా, భద్రతా పరంగా ఉక్రెయిన్ నుండి.. లేకపోతే.. యూరప్ నుండే దూరంగా ఉండాలని అమెరికా ప్లాన్ చేస్తే.. యూరప్ కచ్చితంగా తమ రక్షణ కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తమ సైన్యాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, అమెరికా అడ్డులేకపోతే? రష్యాను ఆపడం ఎవరి తరం కాదు. దానికి, యూరప్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.

# చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు

- మొదటి పేజీ తరువాయి

చర్చించా మని వెల్లడించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు యత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మిర్చి ఉత్పత్తి ఖర్చును లెక్కిస్తే ఎకరాకు రూ.11,600 వచ్చిందని వెల్లడించారు. రైతులకు రూ.11,600 కంటే ఎక్కువే అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడంలేదని, మిర్చి ఎగుమతులు పెంచడంపైనా నేడు శివరాజ్ సింగ్ తో చర్చించామని తెలిపారు. మిర్చి ఎగుమతిదారులతో ఏపీలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. సలహాలు, సూచనల మేరకు మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి సారిస్తున్నట్టు వివరించారు. మిర్చి రైతుల ఆదాయం పెంచేందుకు ఆలోచిస్తున్నామని, ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తెచ్చారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

"కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు రైతుల కష్టం తెలుసు. నిన్న చంద్రబాబు వచ్చిన సమయంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీలో లేరు. అయినప్పటికీ ఆయన చంద్రబాబుతో మాట్లాడారు.

ఢిల్లీ వచ్చిన వెంటనే శివరాజ్ సింగ్ అధికారులతో మాట్లాడారు. మార్కెట్ ధర, పెట్టుబడి ఖర్చుల తేడాను భరించాలని నేటి సమావేశంలో ఆయనను కోరాం. ఉత్పత్తి ఖర్చును రూ.11,600కి పైగా ఉండేలా నిర్ణయించాలని ఐకార్ ను కోరాం" అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

# తెలంగాణ కాంగ్రెస్ లో బిగ్ వికెట్ డౌన్... కోనేరు కోనప్ప రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

పార్టీని వీడిన కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ జిల్లాలో కీలక నేతగా ఉన్న కోనప్ప ఏడాది పాటు కూడా కాంగ్రెస్ లో ఇమడలేకపోయారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేసిన ఫ్లై ఓవర్ ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ఆయన సీఎం రేవంత్ పై ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసిన కోనప్ప తాజాగా పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ కు రాజీనామా చేసిన అనంతరం కోనప్ప చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ దొంగల కంపెనీగా మారిందని ఆయన మండిపడ్డారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు గల్లా పట్టుకుని నిలదీయాలని పిలుపునిచ్చారు.

ఖకోనేరు కోనప్ప 2014 ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఎన్నికల తర్వాత అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2023 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ చేతిలో ఓటమిపాలయ్యారు. అయితే ఆ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బీఆర్ఎస్ లో చేర్చుకోవడంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ కు కూడా గుడ్ బై చెప్పారు. తాజాగా జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థికి ఆయన మద్దతు ప్రకటించారు.

# ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు, ఉచితాలపై మహారాష్ట్ర మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, 75 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇస్తోన్న రాయితీతో సంస్థకు రోజూ రూ.3 కోట్ల మేర నష్టం వాటిల్లుతోందని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీసీ కొత్తగా రాయితీలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికే, ఆర్టీసీల్లో మహిళలకు 50 శాతం రాయితీ, 75 ఏళ్లు పైబడిన వారికి రాయితీ ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పథకాలతోనే ఆర్టీసీకి నష్టం వస్తోందని వెల్లడించారు. ఇలా అన్నింటా రాయితీలు ఇచ్చుకుంటూ వెళితే సంస్థను నడపలేమని ఆయన అన్నారు.

# అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం

- మొదటి పేజీ తరువాయి

ఈ పోస్టును షేర్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు... ఇది ఒక స్ఫూర్తిదాయక జీవితపాఠం అని కొనియాడారు. అతడి కథను పరిశీలిస్తే కష్టించి పనిచేసే స్వభావం, ఏపీ వాణిజ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. కానీ, అతడు సొంతగడ్డను వదిలి అవకాశాలను వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లడం తనను విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు.

ఏదేమైనా ఆ వ్యక్తి పనితనం, ఆశావహ దృక్పథం బాగా నచ్చాయని... తన కలలను, కళను కలగలిపి వస్తువులుగా మలిచి జీవనం సాగిస్తుండడాన్ని ప్రగాఢంగా అభిమానిస్తున్నానని వివరించారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి, అవకాశాలను సృష్టించడానికి కృషి చేస్తోంది. ఆ వ్యక్తిలా నైపుణ్యం ఉన్న వారు స్వస్థలంలోనే ఉంటే ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తాం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా కాలేదు

- మొదటి పేజీ తరువాయి

ఆమ్ ఆద్మీ పార్టీ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయని, ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని హితవు పలికారు. కానీ తాము పీఠం ఎక్కి ఒకరోజు కూడా కాలేదు, తమపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి రోజే తాము కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. దీంతో ప్రజలకు రూ.10 లక్షల మేరకు వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ప్రజలకు రూ.10 లక్షల విలువ చేసే వైద్య సహాయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ అమలు చేయలేదని విమర్శించారు.

పదమూడేళ్లు ఏమీ చేయని వారికి తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీ తన హక్కులన్నింటినీ పొందుతుందని అన్నారు. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోవాలని హితవు పలికారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఎంతోమంది వీడాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాగ్ నివేదికను అసెంబ్లీలో పెడితే అన్ని విషయాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.

ఢిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే పథకాన్ని మొదటి కేబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, కానీ మొదటి రోజు దానిని ఉల్లంఘించిందని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఆరోపించారు. అతిషి విమర్శలకు ముఖ్యమంత్రి పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

# గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. "న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝూర ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

# జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అధికారులు చెప్పినా... రాజకీయ స్వార్థం కోసం గుంటూరు మిర్చి యార్డుకు జగన్ వెళ్లారని రవీంద్ర విమర్శించారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి ఐప్యాక్ డ్రామాలు చేశారని మండిపడ్డారు. జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... అధికారం లేకపోతే ప్రజాసేవ చేయలేరా? అని ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజలకు జవాబుదారీగానే ఉన్నామని చెప్పారు. జగన్, వైసీపీ నేతల అరాచకాలు, విధ్వంసం, అవినీతితో నాశనమైన కృష్ణా జిల్లా ఖ్యాతిని తిరిగి తీసుకొచ్చేందుకు తామంతా కష్టపడుతున్నామని అన్నారు.

# పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

త్రివిక్రమ్ శ్రీనివాస్, టీటీడీ సభ్యుడు ఆనందసా యిలతో కలిసి పవన్ కల్యాణ్ పుణ్యస్నానాలు ఆచరించిన సంగతి తెలిసిందే. వీరు పుణ్యస్నానాలు చేస్తున్న ఫొటోను మరో సినీనటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి ఒక ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ పై జనసైనికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేన నేత రిషికేశ్ కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రిషికేశ్ ఫిర్యాదు మేరకు కావలి పోలీసులు కేసు నమోదు చేశారు.

# వంశీకి వెన్నుపూసలో సమస్య ఉంది... జైల్లో కిందపడుకోలేకపోతున్నాడు

- మొదటి పేజీ తరువాయి

పడుకోలేకపోతున్నాడని తెలిపారు.

"వంశీకి వెన్నుపూసలో సమస్య ఉంది. అందుకే జైల్లో నేల మీద పడుకోలేకపోతున్నాడు. జైల్లో ఏదైనా గట్టు లేదా అరుగు ఉండే గది కేటాయించమని వంశీతో పాటు ఆయన శ్రీమతి కూడా జైలు అధికారులను రిక్వెస్ట్ చేశారు. వారి విజ్ఞప్తిని పరిశీలిస్తామని జైలు అధికారులు చెప్పారు. వంశీ కేసులో కిందిస్థాయి పోలీసుల నుంచి పోలీసు ఉన్నతాధికారుల వరకు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. పాలన చేస్తున్న రాజకీయ నేతలను సంతృప్తిపరచడం కోసం, వారిని మానసికంగా ఆనందింపజేయడం కోసం పోలీసులు దారుణంగా కేసులు కడుతున్నారు. సత్యవర్ధన్ అనే వ్యక్తి 10వ తేదీన కోర్టుకు హాజరై... తనతో తప్పుడు కేసు పెట్టించారని జడ్జితో చెప్పుకున్నాడు. ఆ తర్వాత 11వ తేదీన ఐదు కంటే ఎక్కువ క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న ఫణికుమార్ అనే కరడుగట్టిన టీడీపీ కార్యకర్తతో ఫిర్యాదు చేయించారు. పోలీసులను, కోర్టులను తప్పుదోవ పట్టించారంటూ సత్యవర్ధన్ పై, వంశీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

12వ తేదీన సత్యవర్ధన్ అన్న కిరణ్ నుంచి మరో ఫిర్యాదు తీసుకుని

వంశీపై మళ్లీ కేసు నమోదు చేశారు. ఊహాజనిత అంశాలతో నాన్ బెయిలబుల్ సెక్షన్లతో తప్పుడు కేసు బనాయించారు. వంశీని అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపాక... ఆ సెక్షన్లకు అనుగుణంగా ఫిర్యాదును మార్చారు. ఇంతకంటే తప్పుడు కేసు ఇంకేముంటుంది?" అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు.

# జగన్ వస్తే గౌరవించుకోవద్దా? మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?

- మొదటి పేజీ తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని అన్నారు.కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతోందని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇస్తే... కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలపై మాట్లాడటం మానేసి... కేంద్ర ప్రభుత్వాన్ని, చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల నీటి గురించి మాట్లాడాలని చెప్పారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తెలంగాణకు వస్తే గౌరవించుకోవద్దా? అని ప్రశ్నించారు. మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా? అని అడిగారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటికి ఎప్పుడూ ఇబ్బంది రాలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు, జగన్ ఒకే వైఖరితో ఉన్నారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకించిన బీఆర్ఎస్ పార్టీ ఆనాడు రాజశేఖరరెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చిందని చెప్పారు.

సర్పంచ్ కి కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలదని... వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది అని మండిపడ్డారు. కేసీఆర్ ను విమర్శించేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు సాధించడం చేతకాదా? అని ప్రశ్నించారు.

# స్టార్ డైరెక్టర్ శంకర్ ఆస్తులను సీజ్ చేసిన ఈడీ

**రూ. 10 కోట్ల విలువైన శంకర్ ఆస్తుల జప్తు**

**ఈనెల 17న ఆస్తులను జప్తు చేసినట్టు తెలిపిన ఈడీ**

**కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించిన కేసులో ఆస్తుల అటాచ్ మెంట్**




ప్రముఖ సినీ దర్శకుడు శంకర్ కు ఈడీ షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ చట్టం ప్రకారం రూ. 10 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ జప్తు చేసింది. ఈనెల 17వ తేదీన ఆస్తులను అటాచ్ చేసినట్టు తెలిపింది. 'రోబో' సినిమాను శంకర్ తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి తెరకెక్కించారంటూ ఆరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్, ఐటీపీ చట్టాలను ఉల్లంఘించారని పిటిషన్ లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నివేదిక కూడా శంకర్ కు వ్యతిరేకంగా వచ్చింది. కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని శంకర్ ఉల్లంఘించారంటూ ఆ నివేదిక ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది. ఆ సినిమాకు పారితోషికంగా శంకర్ రూ. 15 కోట్లు అందుకున్నట్టు సమాచారం. 2010లో విడుదలైన 'రోబో' ఘన విజయం సాధించింది.

# ఈ.వీ.ఎం.గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్, విశాఖపట్టణం, ఫిబ్రవరి 21** :గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భా గంగా శుక్రవారం ఉదయం గోదాములను సంద ర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనిం చారు. సీ.సీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వా రానికి ఉన్న సీళ్లను పరిశీలించారు.భద్రతా ప్ర మాణాలపై అక్కడ అధికారులకు,భద్రతా సి బ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటన లో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సి బ్బంది ఉన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

## బొత్స సత్యనారాయణ కామెంట్స్..

**కేంద్ర మంత్రి ఢిల్లీ లో లేనప్పుడు మిర్చి రైతుల కోసం చర్చించడానికి వెళుతున్నామని చెప్పడం ఎంత వరకు సమంజసం.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఫిబ్రవరి 21. :** జగన్మోహన్ రెడ్డి మిర్చి యార్డ్ కు వెళ్ళిన తర్వా త మిర్చి రైతుల ఆవేదన ఈ ప్రభుత్వానికి తెలి సింది.మద్దతు ధర ఇవ్వాలనే ఆలోచన రెండు నెలల క్రితమే ఎందుకు చేయలేదు.రైతులు, వ్య వసాయం దండగ అనే భావన చంద్రబాబు మ నసులో ఇంకా పోలేదు.మిర్చి రైతులను కలవ డానికి జగన్మోహన్ రెడ్డి వెళ్లడం ఇల్లీగల్యాక్టివిటీ అయితే అట్టహాసంగా విజయవాడలో జరిగిన మ్యూజికల్ నైట్ లీగల్ అవుతుందా.విశాఖలో జరిగిన భూ కుంభకోణాల పై విచారణ నివేదిక ల ను బహిర్గతం చెయ్యాలి.బురదజల్లడం కాదు ఆరోపణలు నిరూపించాలి.ఆ బాధ్యత ప్రభు త్వానిదే.జెడ్ కేటగిరీలో వున్న మాజీ ముఖ్య మంత్రి భద్రత ఎందుకు కుదిరించారు అని గవ ర్నర్ ఆశ్చర్య పోయారు.జగన్ భద్రత తనకు సం బంధం లేదని చెబుతున్న ముఖ్యమంత్రి.మిర్చి యార్డ్ సందర్శనకు వెల్లడం ఇల్లీగల్ అని ఎలా చెప్పారు..

# ప్రజలకు సకాలంలో ధృవపత్రాలు అందించండి





### ధృవపత్రాల వినియోగంపై అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 21**.అల్లూరి జిల్లా ప్రజలకు సకాలంలో ధృవపత్రాలు జారీ చేయాలని,ధృవపత్రాల వినియోగం,ఉపయోగాలు, ధృవపత్రాలు పొందే విధానాలపై అవగాహాన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎపి సేవా సర్వీసెస్ ద్వారా 574 రకాల సేవలు అందించడం జరుగుతోందని, సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుని అవసరమైన ధృవపత్రాలు పొందవచ్చన్నారు.ప్రజలు సచివాలయం సందర్శన సమయంలో డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉండాలని దరఖాస్తు నమోదు చేసుకుని వారికి అవసరమైన ధృవపత్రాలు సకాలంలో జారీ చేయాలని ఆదేశించారు. డిజిటల్ సహాయకులు సెలవులో వెళ్ళే సందర్భంలో సంబంధిత ఎంపిడిఓలు దరఖాస్తు దారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా కేస్ట్, ఇన్కమ్,జనన,మరణ ధృవపత్రాల జారీలో నిర్లక్ష్యం, ఆలస్య0 లేకుండా నాణ్యవంతంగా సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలను పదే పదే తిప్పించవద్దన్నారు.జిల్లాలో అత్యధిక శాతం గిరిజనులే ఉండడం,నిరక్షరాస్యులుగా ఉండడం వల్ల వారికి వారంలో ఒకరోజు సచివాలయ ఫరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా మ్యుటేషన్లను పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. రిజిస్ట్రేషన్లు లేకపోవడం వలన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రిజిస్ట్రేషన్ల అవసరాన్ని గుర్తించాలని సూచించారు.వివాహ రిజిస్ట్రేషన్లపై కూడా అవగాహన కల్పించి వివాహ రిజిస్ట్రేషన్లను ప్రోత్సహించాలన్నారు. రెవెన్యు సదస్సులలో అందిన ఫిర్యాదులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని,వాటిని నెలలో పరిష్కరించాలని ఆదేశించారు.



జిల్లా న్యాయ సేవా ప్రాదికారిక సంస్థ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.స్వర్ణ మాట్లాడుతూ జనన,మరణ, ఇన్కమ్,కేస్ట్ ధృవపత్రాల జారీ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఆలస్యంగా జారీ చేయడం వల్ల ప్రభుత్వం నుండి అందవలసిన లబ్ధిని కోల్పోయే అవకాశం ఉన్నందున ధృవపత్రాల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ధృవపత్రాల జారీలో ఆలస్యం వల్ల కొన్ని సమయాలలో డిఎల్ఎస్ఎ కు కేసులు పెరగడం కూడా గమనించామన్నారు. సకాలంలో ధృవపత్రాల జారీకి అన్ని చర్యలు తీసుకోవాలని, ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఫేక్ ధృవపత్రాలు జారీకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,డిఆర్ఓ కే.పద్మలత,డిపిఓ లవ రాజు, డివిజినల్ పిఒపిఎస్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు నాగరాజు,పాడేరు డివిజన్ లోని 11 మండలాల ఎంపిడిఓలు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత పకడ్బందీగా టెన్త్ , ఇంటర్ పరీక్షలు

- పరీక్ష కేంద్ర0లోకి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు
- పరీక్ష కేంద్రానికి కిలోమీటర్ ఫరిధిలో నో ఇంటర్నెట్,నో జిరాక్స్, 144 సెక్షన్
- పరీక్షల నిర్వహణ,సమాచార సేకరణకు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 21**.అల్లూరి జిల్లా రానున్న పదవ తరగతి రెగ్యులర్, ప్రైవేటు,సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలు ఇంటర్మీడియట్ రెగ్యులర్, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలను అత్యంత పకడ్బందీగా,ఎటువంటి అవకతవకలకు ఆశ్కారం లేకుండా సమర్ధవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ స్పష్ట%శీ% చేసారు.శుక్రవారము కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,144 సెక్షన్ అమలు చేస్తామని తెలిపారు. 20.సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సిసి కేమరాల నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల ఫరిధిలో ఇంటర్నెట్ కేంద్రాలు,జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్ధులతో పాటు ఇన్విజిలేటర్లు,ఇతర సిబ్బంది ఎవ్వరూ కూడ ఎలెక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను తీసుకు వెళ్లరాదని,ముందుగానే పోలీస్ తనిఖీ చేసి,ఎలెక్ట్రానిక్ పరికరాలైన బ్లూ టూత్,స్మార్ట్ వాచ్ ఫోన్,తదితర వస్తువులు డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితులలోను మాస్ కాపీయింగ్,పేపర్ లీకజిలకు, ఆశ్కారం లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్ధులు సకాలంలో చేరాలని, సమయం మించిన అత్యవసర కారణాలతో 15 నిమిషాల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను,ప్రతి కేంద్రానికి ఒక జిల్లా స్థాయి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వివరించారు. కలెక్టర్ తో పాటు జేసి,సబ్ కలెక్టర్లు,ప్రాజెక్ట్ అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు.సిసి కెమెరాల ద్వారా జిల్లా ప్రధాన కేంద్రం నుండి కూడా పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు

# ఆరోగ్య కేంద్రాలు ఆదర్శంగా నిలవాలి..





**కురుపాం /గరుగుబిల్లి:పెన్ పవర్, ఫిబ్రవరి 21:** ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతను చూపి మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గరుగుబిల్లి మండలం రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శు క్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ పేషంటు విభాగం, వ్యాక్సినేషన్, ల్యాబ్ టెక్నీషియన్ , లేబర్ గదులను నిశితంగా పరిశీలించారు. అడల్ట్ ఫ్రెండ్లీ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వ, రక్త పరీక్షలు, వాక్సినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సికిల్ సెల్ ఎనీమియా బాధితుల వివరాలు, టీవీ రక్త నమూనా పరీక్షల సమగ్ర వివరాల రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. మందులు, యాంటీ స్నేక్ వీనం, రాబిస్ వ్యాక్సిన్ లు కొరత ఏమైనా ఉందా అనే విషయాలను ఫార్మసిస్ట్ సుకన్యను ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలపై ఆరా తీయగా గర్భిణీలకు అవగాహన కల్పించడంతో ప్రసవాలు గణనీయంగా పెరిగాయని పీహెచ్ వైద్యులు కె.కీర్తి, కె.కార్తీక్ లు తెలిపారు. పీహెచ్ అన్ని విభాగాల పరిశుభ్రత, పారిశుధ్ధ్య నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా పరిశుభ్ర వాతావరణం కల్పించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మలేరియా కేసులు అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎనీమియా కేసులను గుర్తించి రక్తహీనతను అధిగమించేందుకు ఎనీమియా యాక్షన్ కమిటీ సమర్థంగా పనిచేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు హిమోగ్లోబిన్ స్థాయిల రక్త పరీక్షలు నిర్వహించి చిన్నారుల్లో ఆరోగ్యం మెరుగుకు న్యూట్రి కిట్స్ ను అందించాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పక్కగా జరగాలని ఆయన ఆదేశించారు. అసంక్రమిత వ్యాధులు (ఎన్ సి డి – నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ ) లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యం అందించడమే పరమావది గా భావించి ఆరోగ్య కేంద్రాలు ఆదర్శంగా నిలవాలని కోరారు.

అనంతరం నిర్మాణం పూర్తి దశలో ఉన్న ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలించారు. విద్యుత్ పనులు పెండింగ్ లో ఉన్నాయని వైద్యులు కలెక్ట్ దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న విద్యుత్ ఏఇ ని తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించి వైద్య సేవలు అందించేందుకు వీలుగా భవనాన్ని అప్పగించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, తాసిల్దార్ పి.బాలా, ఎంపీడీవో జీ. పైడితల్లి, మండల వ్యవసాయ అధికారి విజయభారతి, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నేటికీ ఊట నీరు ఆధారం

- ఏజెన్సీలో మంచి నీరు కరువు మొదలైంది అధికారులు అప్రమతం వహించండి
- (బి.సి.వై) పార్టీ జిల్లా ఇంఛార్జి రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో రాజన్ డిమాండ్



**పాడేరు,పెన్ పవర్ 21:**అల్లూరి జిల్లా జీ.మదుగుల మండలం వేసవి మొదలవడంతో ఏజెన్సీ గిరిజన పల్లెలో మంచి నీరు కొరత రోజురోజుకీ ఎక్కువ అవుతుంది గత ప్రభుత్వం జల జీవన్ మిస్సన్ ద్వారా కొని గ్రామాలకు టెంక్లు నిర్మాణం చేసి నీరు సరపర చేసినప్పటికీ కొని గ్రామాలలో ఉట్టి కులాయిలా దర్శనమిస్తున్నాయి
మరమ్మతులు చేసి నీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యము వహిస్తుంది కోట్లాది రూపాయలు వెచించినప్పటికి గిరిజన ప్రాంతంలో పూర్తి స్థాయిలో నీరు అందించలేపోతున్నరు ఇది ముమ్మాటికీ ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యమే అని కిలో రాజన్ ప్రశ్నించారు
నేటికీ అనేక గ్రామాలు ఊట నీరు మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు తద్వారా అనేక రోగాల బారిన పడుతున్నారు కూటమి ప్రభుత్వం జెజెఏం నిధుల కర్చుల పట్ల సత్వరమే పర్యవేక్షణ చేసి ఖర్చుల వివరాలు ప్రజలకి చెప్పలి అవతకల పలుపడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కిలో రాజన్ డిమాండ్ చేశారు స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్ల గడిచినప్పటికి అభివృద్ధికి మటుకు దేవుడే ఏరిగు కానీ కనీసం మంచి నీరు సదుపాయం పూర్తి స్థాయిలో అందిచకపోవడం విడ్డూరం అని ఆయన ఎద్దేవా చేశారు కూటమి ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో మంచి నీరు సమస్య పరిష్కారం పై ప్రత్యేక శ్రద వహించాలని ఆయన కోరారు కొని గ్రామాలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నప్పటికీ దిష్టి బొమ్మల లా దర్శనం ఇస్తున్న కొలై ట్యాంకులు మరమతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి నీరూ ఉపయోగంగా ఉన్న ట్యాంకులపై ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టాలి నిధులు ఖర్చులపై జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పీవో ప్రత్యేక దృష్టి సారించాలి అధికారులు పర్యవేక్షణ లోపించడం వల్లనే కోట్లాది రూపాయలు కేంద్ర ప్రభుత్వం కర్చు పెడుతున్నపటికి గిరిజన ప్రాంతంలో నీరు సమస్య పునరావృతం అవుతునే ఉంది కాబట్టి కూటమి ప్రభుత్వం అయిన మంచి నీరు సమస్య పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి గిరిజన గ్రామానికి నీటి కొరత లేకుండా ఉండేలాగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేశారు

# ఉచిత డి.ఎస్సీ కోచింగ్ పై అధికారులు దృష్టి సారించాలి

టిడిపి డివిజన్ పాంగి పాండురంగస్వామి



**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 21.**అల్లూరి జిల్లా డి.ఎస్సీ పరీక్ష రాయాలని ఎదురు చూస్తున్న గిరిజన నిరుద్యోగులకు ప్రభుత్వం ఉచిత కోచింగ్ ఇచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరిన టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి అల్లూరి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది గిరిజన నిరుద్యోగులు డి.ఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్ట్ లు కోసం గతా వైసీపీ ప్రభుత్వంలో మోసపోయి కూటమి ప్రభుత్వం లో ఆశ తో ఉన్న నిరుద్యోగులకు డి.ఎస్సీ ప్రకటన ఆనందం నిచ్చింది అయితే డి.ఏస్సీ గిరిజన నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ డి.ఏస్సీ పరీక్షకోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు
డి.ఏస్సీ ప్రి కోచింగ్ ఇప్పించే విదంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి విజ్ఞప్తి చేసారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం



**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 21.**అల్లూరి జిల్లా కలెక్టర్ ని కలిసి ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని,డిస్టెన్స్ మోడ్ లో
(పి.జి సెంటర్ ని,ఒక బి.ఇ.డి) కాలేజీ నీ అల్లూరి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరుతూ. కేజీహెచ్ లో ఎస్టి సెల్ ఉద్యోగులకు కార్యాలయం రోగుల బంధువులకై ఒక నివాస యోగ్యమైన భవనాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వివరించారు.పోర్ట్ ట్రస్ట్ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రెండు అంబులెన్స్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సొనాయి అప్పల రాజు,కటారి శోభన్ కుమార్,ఎం.ప్రసాదరావు, రామలింగం,సీసా శోభన్,జె రాము,కే.ప్రసాదరావు,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి
- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 21.**అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివలింగ పురం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయలను కలిసి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపుకు కృషి చేయాలనీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు



కృషి చేయాలని కిడారి శ్రావణ్ అన్నారు.
ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మండల అధ్యక్షులు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇంచార్జ్ జోగులు సాయిరాం యూనిట్ ఇంచార్జులు అమ్మన్న ద్రౌపది నూకరత్నం బిడ్డ లక్ష్మణ్ దేముడు సమర్థి దొన్ను హరి బూత్ ఇంచార్జ్ దీన మాజీ సర్పంచ్ దొన్ను తదితర నాయకులు పాల్గొన్నారు

# ఐదో షెడ్యూల్డ్ గురించి తెలుసా?



**మాజీ ఎమ్మెల్యే ఈశ్వరిపై ఆదివాసీ జెఏసీ సెటైర్**

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 21:** రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్ గురించి తెలుసా? అని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని ఉద్దేశించి ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు సూటిగా ప్రశ్నించారు. 1950 జనవరి 26 తారీఖున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,ఆరోజే రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్ కూడా అమలులోకి వచ్చిందన్నారు. 5వ షెడ్యూల్డ్ భూభాగం ఆనాడే ఏర్పాటు చేసారని, 5వ షెడ్యూల్డ్ లో గిరిజనేతరుల గురించి ప్రస్తావనే లేదన్నారు. 1979 సం.లో నర్సీపట్నం తాలుకా లో ఉన్న ఆడాకుల,ఆర్.కొత్తూరు,బాలారం,కంఠారం గ్రామాలు చింతపల్లి తాలుకా, పాడేరు డివిజన్ లో కలిపారని,ఆయా గ్రామాలలో ఉన్న గిరిజనేతరులకు పట్టాలివ్వాలని 2018 డిసెంబర్ 25 వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శికి ఎమ్మెల్యేగా ఈశ్వరి లేఖ రాశారన్నారు. అప్పటి చింతపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా 1972 లో ఇంగువ రామన్నపడాల్, 1978 లో దేపూరి కొండలరావు,1983 లో కోరాబు వెంకటరత్నం,1985 లో మొట్టడం వీర వెంకట సత్యనారాయణ,1989 లో పసుపులేటి బాలరాజు,1994 లో గొడ్డేటి దేవుడు,1999 లో మొట్టడం వీర వెంకట సత్యనారాయణ,2004లో గొడ్డేటి దేవుడు ఎమ్మెల్యేలు అయ్యారు.నియోజక వర్గాల పునర్విభజన తర్వాత పాడేరు ఎమ్మెల్యేగా 2009లో పసుపులేటి బాలరాజు అయ్యారు.వీరందరూ అధికార పార్టీ ఎమ్మెల్యేలే.వీరి కాలంలో ఏనాడు ఈ ప్రస్తావన రాలేదని, ఈశ్వరి 2014లో ఎమ్మెల్యే అయిన తర్వాత మండలంలోని ఆడాకుల,ఆర్.కొత్తూరు మరియు 11 గ్రామాలకు చెందిన గిరిజనేతర రైతులకు పట్టాలు ఇవ్వాలని 2018 డిసెంబర్ 25 న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,రెవెన్యూ శాఖ వారికి లెటర్ వ్రాయడమంటే ఎంత దారుణమన్నారు. .ఆదివాసీలకు ఏజెన్సీలో భూబదాలయింపు నిషేధచట్టం 1917లోనే బ్రిటీషు ప్రభుత్వం తీసుకొచ్చి అమలు చేసారన్నారు.భారత స్వాతంత్ర్యం అనంతరం 1959 లో,1970లో 1/59,1/70 భూబదాలయింపు నిషేధ చట్టాలను భారత ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.ఆదివాసీగా 5వ షెడ్యూల్డ్ ని కాపాడుతారని ఉద్దేశంతో ఆదివాసీలు ఓట్లు వేస్తే ఆదివాసేతరులతో కుమ్మక్కు అవుతారా? అని ప్రశ్నించారు. హక్కులు, చట్టాలను కాపాడుకోలేని చరిత్ర హీనులుగా,జాతి ద్రోహులుగా మారకండని గిడ్డి ఈశ్వరికి ఆయన హితవు పలికారు.

# ఏజెన్సీలో ఆగని డోలిమోతలు నిండు గర్భిణీ 7.కిలోమీటర్లు మేరకు డోలిమోత





**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 21.**అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం గడుతురు పంచాయితీ శివారు బందులు పనుకో (పి.వి.టి.జి) కోందు గిరిజన గ్రామంనికి చెందిన పాంగి జ్యోతి (19) తెల్లవారుజామున కడుపు నొప్పి రావడంతో ఆగ మేఘాల మీద తెల్లవారు 6 గంటలకు బందులు పలుకు గ్రామం నుండి సీత బందలు వరకు డోలిమోత ద్వారా తీసుకువెళ్లారు.తన భర్త చిక్కుడు శ్రీను కుటుంబ సభ్యులుతో డోలీల్లో సుమారు 7.కిలోమీటర్ల మేరకు జిమాడుగుల తీసుకొని వచ్చారు.స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాల అవుతున్న మారుమూల ప్రాంతాల ఆదివాసి కొందు తెగ గిరిజన గ్రామాలకి రోడ్లు సదుపాయం లేకపోవడం చాలా అన్యాయం అని ప్రశ్నించారు ఇప్పటికైనా రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ స్పందించి మా గ్రామానికి రోడ్డు ఏర్పాటు చేయవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పై తాహసిల్దార్ కు ఫిర్యాదు..



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోధన సక్రమంగా సాగడం లేదని పాఠశాలకు ఉపాధ్యాయులు తరచూ విధులకు దుమ్మా కొడుతుండడంతో తమ పిల్లలు విద్యకు దూరమవుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు శుక్రవారం గూడెం కొత్తవీధి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ టీ.రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. తమ పిల్లల చదువు కోసం పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే పరిమితికి మించి విద్యార్థులు ఉండడంతో పాఠాలు బోధించడం కష్టమవుతుందని ఉపాధ్యాయులు బదిలిస్తున్నారని తహసీల్దార్ తో తమ ఆవేదన వెలిబుచ్చారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బోధన సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దారును కోరడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ కు,జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేస్తామని తహసీల్దార్ తెలిపారు.

# గిరిజన సంక్షేమాల్లో అన్ని బాగుంటే...

మరణాలు ఎందుకు జరుగుతున్నాయి?..




**కురుపాం, పెన్ పవర్, ఫిబ్రవరి-21,**గిరిజన విద్యాసంస్థల్లో అన్ని బాగుంటే గిరిజన విద్యార్థుల మరణాలు ఎందుకు జరుగుతున్నాయో? ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సమాధానం చెప్పాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.
సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో లేని విద్యార్థుల మరణాలు ఒక్క గిరిజన సంక్షేమ శాఖలో ఎందుకు జరుగుతున్నాయో పరిశీలన చేయాలని రంజిత్ కుమార్ కోరారు.
ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు.
ఒక్క పార్వతీపురం ఐ టి డి ఏ పరిధిలోనే 2016-24సంవత్సరాల మధ్యలో 45 మంది గిరిజన విద్యార్డులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేసారు. గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా గతంలో లాగా వైద్య సిబ్బంది (హెల్త్ వాలంటీర్ ) లను నియమించాలని, మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబా లకు పరిహారం చెల్లించాలని కోరుతూ
జాతీయ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేసిన నేపథ్యంలో
డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అమరావతి వారికి జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలోనోటీసు కు సమాధానం గా "అంతా బాగుంది "పౌష్టికాహారం అందించడం , నిరంతరం వైద్య సేవలు, పర్యవేక్షణ చేస్తున్నా "దురదృష్టవశాత్తు" మరణాలు జరుగుతున్నాయని
నివేదిక ఇవ్వడం పై రంజిత్ కుమార్ స్పందించారు.
ఇప్పటికైనా గిరిజన సంక్షేమ మంత్రి మొదటి సంతకం హామీ నేపథ్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, కాలేజ్ హాస్టళ్ళల్లో వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని, మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.
ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ నివేదిక, చర్యలు సంతృప్తి కరంగా లేవని జాతీయ ఎస్టీ కమిషన్ కు తెలిపినట్లు రంజిత్ కుమార్ తెలిపారు.
ఏ ఎన్ ఎమ్ ల నియామకం, పరిహారం పై విధాన పరమైన నిర్ణయాలు వచ్చే వరకు వివిధ రూపాల్లో పోరాటం కొనసాగిస్తామని రంజిత్ కుమార్ స్పష్టం చేసారు.

# అనారోగ్యంతో భాద పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

**దాతృత్వాన్ని చాటుకున్న కలెక్టర్ దినేష్ కుమార్**

**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 21.**అల్లూరి జిల్లా చింతపల్లి మండలానికి చెందిన పివి రమణ మూర్తి అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతూ జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ను శుక్రవారం కలెక్టర్ చాంబర్లో కలసి తన భాధలు చెప్పుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అతని ఆరోగ్యం మెరుగుకు అవసరమైన మందులు, పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తూ కొంత నగదును ఆర్థిక సాయంగా అందించి కలెక్టర్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.కలెక్టర్ దాతృత్వానికి రమణ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.



# పెదవలస గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల పెదవలస గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి స్థానిక వైద్యాధికారిని డాక్టర్ కోమలి మాట్లాడుతూ రెండు వారాలుగా దగ్గు వస్తూ ఉంటే తక్షణమే ఆసుపత్రికి వెళ్లి కల్లె పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలను మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు,టీబి సూపర్వైజర్ అశోక్, ఎస్టిఎల్ఎస్ వెంకట్, హెచ్ వి దేవమణి,ఎఎన్ఎంలు మంగ, వరలక్ష్మి.ఎంహెచ్పి అనిషా, సంతోషి, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆటో రిక్షా డ్రైవర్స్ రోడ్ సేఫ్టీ సెమినార్

- ప్రమాదాలు నివారణలో ఆటో డ్రైవర్లు భాగస్వామ్యం అవ్వాలి - సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి
- రహదారి భద్రత పై అవగహన సదసు




**గాజువాక పెన్ పవర్ ,ఫిబ్రవరి 21 :**విశాఖ జిల్లా దక్షిణ నియోజకవర్గం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి. సిటీ నలుమూలల నుంచి సుమారు 300 మంది ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్రైవర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే మరో నెల నుంచి జిల్లా పరిధిలో కొత్త ఆటో కొనుగోలుదారులకు శుభవార్త తెలియజేశారు. ఇప్పటివరకు ఉన్న నిబంధనను సడలిస్తూ ఏ జిల్లాలో ఆటో కొనుక్కుంటే ఆ జిల్లాకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని తెలియజేశారు. ఇన్సూరెన్స్ లు ఏర్పాటు చేసుకోవడం వల్ల జరిగే లాభాలను తెలియపరిచారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా క్లెయిమ్ చేసుకోవాలో రోడ్డు భద్రత హెల్ప్ లైన్ నెంబర్లు ఏ విధంగా ఉపయోగించుకోవాలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్లు కూడా ప్రాతినిత్యం వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రాష్ డ్రైవింగ్ చెయ్యరాదని ఆయన అన్నారు. ప్రజా రవాణాల్లో మధ్యతరగతి కుటుంబాలకు ఆటోడ్రైవర్లు కీలకమని ప్రయాణికులతో స్నేహభావంగా పులిసిమెలిసి నేరాలు పెరగకుండా డ్రైవర్లు సహకరించాలని కోరారు. బహిరంగ మద్యపానం నిషేధం అని ఆటోలో కూర్చొని కొంతమంది డ్రైవర్లు మద్యం సేవిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్లు యూనియన్ ప్రెసిడెంట్ గొలగానే అప్పలరాజు ( నాయుడు )ఆటో డ్రైవర్ల సమస్యలను తెలియపరిచారు. చదువుకున్న ఉపాధి లేకపోవడం వలన అసంఘటిత కార్మికులుగా రవాణా రంగంలో జీవన భృతి పొందుతున్నామని ఆటోలు అద్దెకు తీసుకుంటూ జీవన ప్రయాణం కొనసాగిస్తున్న వారు ఎంతోమంది ఉన్నారని ఆయన అన్నారు. మా రంగంపై ఆర్టీవో అధికారులు మైక్రో ఫైనాన్సర్లు కోలుకోలేని ఫైన్లు విధిస్తున్నారని ఆయన ఆవేదన ఎట్టిపరిచారు. ఆర్టిఏ తనిఖీల్లో ఫిట్నెస్ లేని వాహనాలు దొరికితే ఒక్కొక్కసారి పదివేల రూపాయలు పెనాల్టీలు వేస్తున్నారని ఈ రంగంలో జీవన ప్రమాణాలే తక్కువగా ఉన్న సమయాన్నిలో అంత పెద్ద మొత్తంలో డబ్బులు కట్టాలంటే డ్రైవర్లు పరిస్థితి అధోగతిగా మారుతుందని ఆయన తెలిపారు. ఒక్కసారి తనిఖీల్లో దొరికిన డ్రైవర్ని మందలిస్తూ మరోసారి కూడా అది రిపీట్ చేస్తే ఆ పెనాల్టీని కొనసాగించాలని అభ్యర్థన యూనియన్ తరపున చేస్తున్నామని ఆయన అన్నారు. మైక్రో ఫైనాన్సర్లు శృతిమించుతున్నారని అడ్డుగోలుగా మైక్రో ఫైనాన్స్ లు అపరాధ రుసుములు వేస్తూ డ్రైవర్ల రక్తాన్ని జలగల పిలుస్తున్నారని కొంతమంది ఫైనాన్సర్లు ఇన్ టైం కి పేమెంట్లు ఇచ్చేసిన ఎన్వోసీలు ఇవ్వకుండా పదేపదే ఏడిపిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటో ఐడెంటిఫికేషన్ నెంబర్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పోలీస్ నెంబర్లు అలాట్మెంట్ జరిగేటప్పుడు స్టేషన్ కి ఒక రంగు ఏర్పాటు చేయగలిగితే ఆ కలర్ ద్వారా ప్రమాదాలు జరిగేటప్పుడు ఐడెంటిఫికేషన్ కి ఈజీ అవుతుందని సీసీ కెమెరాల్లో కూడా ఆ రంగు కనిపిస్తుందని సుదూర ప్రదేశాలలో నుంచి ఫోటోలు తీసేటప్పుడు ప్రయాణికులు బ్యాగులు మరిచిపోయారని ఆ ఆటోలో గంజాయి తరలిస్తున్నారని ఎన్నో కథనాలు వస్తున్నాయని ఆటో డ్రైవర్లు జీవన భృతి కొనసాగించాలనుకుంటారే తప్ప నేరప్రవిత్తులో కొనసాగడానికి ఇష్టపడమని ఆయన అన్నారు. కొన్ని సందర్భాల్లో అలాంటివి గుర్తించేందుకు కూడా ఈ రంగు దూరం నుంచి చూసిన ఫలానా పోలీస్ స్టేషన్ అనే ఈజీ ఐడెంటిఫికేషన్ కి ఒక నామమాత్రపు ముద్రగ ఉపయోగపడుతుందని ఆటో కార్మికుల తరఫునుంచి సిటీ పోలీస్ కమిషనర్ కి యూనియన్ ప్రెసిడెంట్ తెలియపరిచారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్ ల యూనియన్ రథసారథులు మరియు రెడ్డి శీను, అప్పారావు, మురళి, పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలకు 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు



**గుమ్మలక్ష్మీపురం 21.పెన్ పవర్ :**కురుపాం మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఫిబ్రవరి 24 నుంచి స్వీకరిస్తామని ప్రిన్సిపల్ వి. రామలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ప్రకారం అర్హతకలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు పాఠశాలను సంప్రదించాలన్నారు.

## కడుతులలో ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు.

అంగన్వాడి టీచర్ సొలగం పార్వతి



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 21.**మండలంలో గల పనసపుట్టు పంచాయతీ, కడుతుల గ్రామ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ సొలగం పార్వతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ.. మన భాష మన ఆత్మగౌరవం, మన సంస్కృతి భవిష్యత్ తరాలకు మన మాతృభాష మహోత్వాన్ని అందించాలన్నారు. ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నప్పటికీ మన మాతృభాష గొప్పదని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించాలని 1999 నవంబర్ 17న యునెస్కో ప్రకటించిందని, అది 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నరన్నారు. మాతృభాషలో నేర్చుకోవడం వల్ల అభివృద్ధి, విద్యా పనితీరు మెరుగుపడుతుందని, మాతృభాషలో బోధించే పిల్లలు మెరుగైన పఠణగ్రహణ శక్తిని, సామాజిక నైపుణ్యాలను ప్రదర్శిస్తారని అధ్యయనాలు సూచిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఆహ్వానించి మాతృభాష గొప్పతనాన్ని వివరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా కిరసాని పద్మ, ఆశ కార్యకర్త కిముడు శాంతమ్మ, అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.??

## ఆరోగ్యసర్వేలుపారదర్శకంగా నిర్వహించాలి...






### క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యాన్ని పర్యవేక్షణచేయాలి డిఎంఎండ్ హెచ్ఓ..

**కురుపాం/పార్వతీపురం,పెన్ పవర్, ఫిబ్రవరి21:**ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలు పక్కాగా అమలు చేస్తూ,మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులకు శుక్రవారం ఎన్జీఓ భవనంలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ భాస్కరరావు పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. అసాంక్రమిక,దీర్ఘకాలిక వ్యాదులు గుర్తించేందుకు చేపడుతున్న ఎన్సీడి 3.0 సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు,మధుమేహం,హృద్రోగ సమస్యలు,క్యాన్సర్ తదితర వ్యాధి లక్షణాలు గుర్తించడం పై దృష్టి సారించాలన్నారు.వ్యాధి గ్రస్తులకు సకాలంలో తగు చికిత్స అందించాలని,అందుకు గల కారణాలపై విశ్లేషించి ఆహారపు అలవాట్లు,జీవనశైలి పై అవగాహన కల్పించడం తద్వారా ఏ మేరకు వారి ఆరోగ్య మెరుగుపడుతుందో పర్యవేక్షణ చేయాలన్నారు.అలాగే లేప్రసీ సర్వే,స్కూల్ హెల్త్,అంగన్వాడీ,టిబి స్క్రీనింగ్ చేపట్టి వ్యాధి లక్షణాలు గుర్తించిన వారి ఆరోగ్యం మెరుగుకు కార్యాచరణ చేయాలన్నారు. హెల్త్ సూపర్వైజర్స్ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలన్నారు. హాస్టల్స్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలన్నారు. రక్తహీనత నివారణకు కృషి చేయాలని,సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తుల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షించాలన్నారు. జ్వరాలు,డయేరియా తదితర వ్యాధి లక్షణాలు ఎక్కడైనా గుర్తిస్తే ఉన్నతాధికారులకు సత్వరమే తెలియజేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.గర్భిణీ,శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు. సిబ్బంది సమన్వయ లోపం లేకుండా పనిచేస్తూ,ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఐఒ డా ఎం. నారాయణరావు,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్ మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్, డా పి.శ్రీధర్,డిఎస్ఓ శంకర్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి,డెమో సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ కి కూటమి ప్రభుత్వం మద్ధతు





**గాజువాక పెన్ పవర్ ,ఫిబ్రవరి 21**

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న రఘువర్మ గారికి సంఘీభావం ప్రకటించిన గాజువాక నియోజకవర్గం టిడిపి. జనసేన. బిజెపి కూటమి నాయకులు మరియు కార్యకర్తలు.

నియోజకవర్గంలో, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూటమి ఉమ్మడి అభ్యర్థి రఘువర్మ విజయాన్ని కాంక్షిస్తూ గాజువాక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది,, గాజువాకలో నియోజకవర్గంలో ఉపాధ్యాయులఓట్లు , 807, ఉన్నందున మూడు పార్టీలకు చెందిన ముగ్గురు కార్యకర్తలను ప్రతీ, 30 మందికి, ఒక పీఓసీ ని నియమించి అ వార్డులో ప్రతిరోజు వారికి కేటాయించిన, 30 మందిని కలిసి ఆ ఓటును ఏపీటీఎఫ్ అభ్యర్థికి ఓట్లు పడేటట్లు కృషి చేయాలని కోరారు. గాజువాక నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో

జనసేన ఇంచార్జ్ కోన తాతారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయమని అన్నారు .గత ఉపాధ్యాయులపై గౌరవం లేకుండా వారిపై అనేక వేధింపులు మరియు దాడులకు పాల్పడిందని అన్నారు చేయించి చివరకు మద్యం షాపులు వద్ద పర్యవేక్షకులుగా ఉపాధ్యాయుల్ని వినియోగించి ఘోరంగా అవమానించిన అన్నారు ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువరన్ గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ప్రతినిధి బోండా ఎల్లజిరావు , సంఘీభావం ప్రకటించారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్లు శ్రీ బోండా జగన్. రౌతు శ్రీనివాసరావు. జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్ అనంతలక్ష్మి. టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు జనసేన నాయకులు గంధం వెంకటరావు,, , శ్రీ సోమశేఖర రౌతు గోవిందరావు కాజా శీను. శ్రీ రౌతు గోవింద రావు. టిడిపి వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు .పప్పు శంకర్రావు. బైబిల్ గాంధీ . కొవిరి హరికృష్ణ . గండికోట మాడిష్ కనకరాజు ఎంవిఎస్ చౌదరి, రాష్ట్ర టీడీపీ పరిశీలకులు. తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

జికేవీధి తహసీల్దార్ టి. రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 21:**మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసిల్దార్ టి రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్వీ నగర్ బాలికల ఆశ్రమంలో ఉన్నత పాఠశాల సందర్శించిన ఆయన వసతిగృహ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆర్వో ప్లాంట్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదిమంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలను విలీనం చేసే జీవో నెంబర్ 117 గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన గర్భిణికు రక్త దానం చేసేందుకు ముందుకొచ్చిన పాత్రికేయుడు ...

- సకాలంలో స్పందించి రక్త దానం చేసిన పాత్రికేయుడు బోటు అనీల్ కు అభినందనలు తెలిపిన కుటుంబ సభ్యులు ..





**కురుపాం, పెన్ పవర్, ఫిబ్రవరి -21,**

జియ్యమ్మవలస మండలం పి.టి. మండ గ్రామానికి చెందిన పి.సునీత అనే గిరిజన గర్భిణి గురువారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవానికి రాగా వైద్యులు తనిఖీ చేసి రక్తం తక్కువగా ఉన్నట్లు తెలిపారు.గర్భిణి కు రక్తం ఎక్కించాలంటే డోనర్ కావాలని వైద్యులు తెలుపగా సదరు కుటుంబ సభ్యులు కురుపాం ప్రెస్ సభ్యులకు విషియాన్ని తెలిపారు. వెంటనే పలు గ్రూప్స్ లో సమస్యను ప్రెస్ సభ్యుకు తెలుపగా ఏ స్వచ్ఛంద సంస్థలు, నాయకులు నుంచి స్పందన రాకపోవడంతో చివరికి కురుపాం కు చెందిన ఆంధ్ర ప్రభ దిన పత్రిక పాత్రికేయుడు బోటు అనీల్ స్పందించి రక్త దానం చేస్తానని ముందుకు వచ్చి శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి రక్త దానం చేశారు .. అంతా ఫోటోలకు, ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చే వారే కానీ ఇటువంటి గర్భిణిని ఆదుకోవాటానికి రాక పోవటం ఘోరం...దీనికి తోడు రక్త దానం చేస్తేనే ఆసుపత్రిలో రక్తం ఇవ్వగలమని వైద్యులు అనటం ఇంకా ఘోరమని పలు గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం గర్భిణి సునీత పరిస్థితి బాగానే ఉందని సకాలంలో స్పందించి న కురుపాం ప్రెస్ సభ్యులకు రుణ పడి ఉంటామని తెలిపారు.

## వైసీపీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా మార్పుడి




**గాజువాక పెన్ పవర్ ,ఫిబ్రవరి 21**

స్టీల్ వై ఎస్ ఆర్ యూనియన్ పాయింట్ వద్ద యూనియన్ సీనియర్ లీడర్ మార్డుపూడి పరదేశి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై ఎస్ ఆర్ సి పీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా నియమితులు అయన సందర్బంగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షులు మరియు,యూనియన్ కన్వీనర్ మార్డుపూడి పరదేశి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ పార్టీ ఆవిర్భావఓ నుండి పార్టీ కోసం స్టీల్ ప్లాంట్ లో వై ఎస్ ఆర్ యూనియన్ కోసం కష్టపడి పని చేసున్నాందుకు ఇలాంటి పదవులు వస్తాయని అన్నారు . పల్లేటి పెంటయ్య మాట్లాడుతూ నా కష్టాన్ని గుర్తించి వై ఎస్ ఎస్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్ నాద్ ,తిప్పల నాగిరెడ్డి,తిప్పల దేవన్ రెడ్డి ధన్యవాదములు తెలుపుతూ. రాబోయే రోజుల్లో పార్టీ కోసం మరింతగా పని చేసి పార్టీ గెలుపు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమం లో సంపంగి ఈశ్వరరావు,గోందేశీ వెంకటరమణ,గోందేశీ అప్పలరెడ్డి,పిట్టా రెడ్డి,వాసా అప్పలరెడ్డి,టేకేటి వెంకటరమణ,పిట్టా చంద్రయ్య,జి పీ ఆర్ రెడ్డి,జి ఏ రెడ్డి,,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం






**గుమ్మలక్ష్మీపురం. 21 పెన్ పవర్ :**గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ టి. శ్రీవరం ఆధ్వర్యంలో వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రారంభం నుంచి ఇప్పటివరకు పనిచేసిన ప్రిన్సిపల్ కోరాడ వెంకటరావు, వై.జనార్ధననాయుడు, బి.ప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## పేసా శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్(ఏపీఎస్ఐఆర్డి )జె. రామనాథం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎస్ హెచ్ జి మహిళా సంఘాలకు పేసా చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన శిక్షణ కార్యక్రమాలలో శుక్రవారం రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్( ఏపీఎస్ఐఆర్డి)జె. రామనాథం, విశాఖపట్నం జిల్లా నుండి డిటిఎమ్ చిన్నారావ్ పాల్గొని సభ్యులకు పేసా చట్టంపై అవగాహన కల్పించారు. గ్రామ సభలో పేసా గ్రామ సభకు ఉన్నటువంటి విశిష్టతను గురించి వివరించారు. గిరిజన హక్కులు, సంస్కృతి సంప్రదాయాలు, మైనింగ్, అటవీ హక్కుల పరిరక్షణ వంటి హక్కులు ఈ చట్టంలో పొందపరచడం జరిగిందని వివరించారు.మాదకద్రవ్యాల వినియోగం నిషేధం, మద్యపాన నిషేధం వంటి వాటిని నియంత్రించడానికి, ఈ చట్టానికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఈఓపిఆర్డి పాపారావు,ఎఓ ఇమ్మానియేల్, రింతాడ పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, వంచుల పంచాయతీ సెక్రెటరీ శివ, ఎస్ హెచ్ జి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ, మర్రిపాలెం రైతుబజార్లో డిప్యూటీ డైరెక్టర్ పాపారావు సమావేశం

**ఎన్ఏడి, పెన్ పవర్, ఫిబ్రవరి 21** మర్రిపాలెం, రైతుబజార్లో విశాఖపట్నం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, డిప్యూటీ డైరెక్టర్ పాపారావు రైతులతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఇందులో భాగంగా రైతులు స్వంతంగా పండించిన టమాటలు కూరగాయలు మాత్రమే రైతు బజార్లో విక్రాయించాలని, అలాగే మీ ఊరిలో.. మీకు తెలిసిన రైతు బజార్ గుర్తింపు కార్డులు లేని, మిగతా రైతులు పండించిన కూరగాయలు టమాటాలు వంటివి వారికీ గిట్టుబాటు ధర కల్పించడానికి రైతుబజార్లో విక్రాయించుటకు ప్రభుత్వం అవకాశం కలిపిస్తుందని, దూర భారముగా ఉన్న రైతులకు రవాణా సౌకర్యము కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మీ తోటి రైతులకు తెలియజేయవలెనని కోరారు. ఈ సమావేశంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి నారాయణ రావు, సహాయకుడు ప్రతాప్ పాల్గొన్నారు.

## మల్ల విజయప్రసాద్ కు సాలువ కప్పి, సన్మానించిన దొడ్డి కిరణ్



**ఎన్ఏడి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు నగర అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్ ఆశీస్సులతో విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన దొడ్డి కిరణ్ మళ్ల విజయ్ ప్రసాద్ కి విశాఖ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, శాలువ కప్పి సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, 40వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు, బాకీ శ్యామ్, 90వ వార్డ్ సభ్యులు చుక్క ప్రసాద్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు రాయపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో..






### ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులకు మాదకద్రవ్య నియంత్రణపై వర్క్‌షాప్

**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులకు మాదకద్రవ్య నియంత్రణపై నైపుణ్య పెంపునకు వర్క్‌షాప్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర మాదక ద్రవ్యాల కేసులలో శిక్షలు శాతం పెరిగేలా దర్యాప్తు చేయాలని సూచించారు. అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్సై నుండి పైస్థాయి పోలీసు అధికారులకు గంజాయి అక్రమ రవాణా, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ చట్టాలు మరియు దర్యాప్తు విధానాలపై నైపుణ్యాలను పెంపొందించేందుకు, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ, ఐపీఎస్., వారి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ మరొకసారి ఒక రోజు ప్రత్యేక వర్క్‌షాప్ ను గుండాల, జీవీఎంసీ సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ అధికారి శ్రీ ఏ.రంగధామ్ మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, దర్యాప్తు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్.డి.పి.ఎస్ కేసులకు సంబంధించి రంగధామ్ విలువైన సూచనలు సలహాలు తెలియజేసినందుకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ వర్క్‌షాప్‌లో గంజాయి కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన మెలకువలు, జాగ్రత్తలను వివరించడం జరుగుతుందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మరియు అనకాపల్లి జిల్లా రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా కు ప్రధాన మార్గాలుగా ఉన్నాయన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులు నమోదు చేసి, దర్యాప్తు జరుగుతోంది. గత రెండు సంవత్సరాల్లో గంజాయి కేసుల దర్యాప్తులో అధికారులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. అయితే, కేసు న్యాయస్థానంలో విచారణకు వెళ్లినప్పుడు 100 శాతం శిక్షలు పడటం లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నుండి ఛార్జ్‌షీట్ వేయడం వరకు అన్ని ప్రొసీజర్లను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఏ ఒక్క ప్రొసీజర్‌ను పాటించకపోయినా, కేసు పోతుందని తెలిపారు. గంజాయి సీజ్ చేసినప్పుడు, గెజిటెడ్ అధికారి ఆధ్వర్యంలో,



మధ్యవర్తుల సమక్షంలో చేయాలని సూచించారు. 161 స్టేట్మెంట్లు రికార్డ్ చేసిన తర్వాత, వాటిని మధ్యవర్తులకు చదివి వినిపించాలన్నారు. గంజాయి సాంప్లింగ్ ప్రొసీజర్‌ను గౌరవనీయమైన న్యాయమూర్తి సమక్షంలో చేయించాలన్నారు. తద్వారా నిందితులకు కోర్టు లో శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కేసులలో దర్యాప్తు పద్ధతులను మెరుగుపరుచుకోవాలన్నారు. సీనియర్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయంతో శిక్షలు శాతం పెరిగేలా ఈ శిక్షణలో తెలుసుకున్న సూచనలు పాటించాలన్నారు. ఈ వర్క్‌షాప్‌లో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో పాటు, అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు డి.సి.ఆర్.బి ఎస్.లక్ష్మణమూర్తి, ఎస్.బి ఎస్.బాల సూర్యారావు, టాస్క్ ఫోర్స్ జి.ప్రేమ్ కుమార్, ఎన్.డి.పి.ఎస్ సెల్ గఫూర్, ఉమ్మడి జిల్లాల నుండి సీఐలు, ఎస్సైలు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ వరాహలక్ష్మినృసింహస్వామివారి గరుడ సేవ







**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 21:** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# గోపలపట్నం రైతుబజార్లో రైతులతో..

### అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రెడ్ సెక్రటరీ సమావేశం

**గోపాలపట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి ఆదేశాల మేరకు గోపలపట్నం రైతుబజార్ లో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రెడ్ సెక్రటరీ,

పి.పాపారావు రైతుబజార్ లో రైతులను టమాట మీరు స్వంతంగా పండించిన పంటలతో పాటు మీ ఊరిలో మిగతా రైతులు టమాట పండించినట్లు అయితే వారికీ గిట్టుబాటు ధర రావడానికి వారి టమాట మీరు రైతుబజార్ లో విక్రాయించాలి, మరియు అధికంగా పంటలు పండిస్తూ గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడే రైతులు ఎవరైన ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మరియు వాళ్ళకి దగ్గర్లోని మార్కెట్ కమిటీ కార్యదర్శి లేదా హార్టికల్చర్ అధికారికి తెలియజేయాలని మరిన్ని వివరాల కొరకు 9959592474 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవాలని, తోటి రైతులకు తెలియజేసి, సహాయపడండి. అని రైతుబజార్ లో రైతులకు చెప్పారు. స్థానిక పంటలు సరిపడ వస్తున్నప్పుడు హోల్సేల్ నుండి కొని ఎవరు తీసుకురకూడదని , రైతుబజార్ లో కూరగాయలు కొరత లేకుండా చూడాలని రైతులకు అండగా ఉన్నాము అనే భరోసా కలిగించాలని రైతులకు నష్టం రాకుండా మార్కెట్ అరైవల్స్ ను డిమాండ్ మరియు రైతుల సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని రైతుబజార్ లో సరైన బోర్డు ధరలు నిర్ణయించాలని ఎస్టేట్ అధికారికి ఆదేశించారు.



# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఇందిరా..





## నర్సింగ్ హెూమ్ నిర్వాహకులను అరెస్టు చేయాలి

### పెందుర్తి సీపీఐ నాయకులు ఆర్ శ్రీనివాస్

**పెందుర్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఇందిరా నర్సింగ్ హెూమ్ నిర్వాహకులను అరెస్టు చేయాలని సీపీఐ నాయకులు ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రిజన ప్రాంతం యువతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యం. ఏపీ నర్సింగ్ హెూమ్ యూనియన్ ప్రెసిడెంట్ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు వై.రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ భవనాలను వ్యాపార సముదాయాలకు అద్దెకు ఇస్తున్న భవన యాజమాన్యాలపై జీవీఎంసీ వారు చర్యలూ తీసుకోవాలన్నారు. ఇటీవల ఇందిర నర్సింగ్ హెూమ్, హాస్టల్స్ లో అవ్యవస్థకు గురైన ప్రాంతం నర్సింగ్ హెూమ్ ను సీపీఐ, ఎ.ఐ.వై.ఎఫ్, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ నాయకుల బృందం బోధించే గదులు, నిద్రపోయే గదులను బాత్ రూమ్ లను పరిశీలించారు. రెసిడెన్షియల్ భవనంలో కనీస మౌలిక సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతం యువతులను చిన్న చూపు చూసి మానవత దృక్పథం లేకుండా వేలాది రూపాయల ఫీజులను వందలాది మందిని నుంచి వసూలు చేస్తూ నిర్వాహకులు కటిక నేలపై పడుకోపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న ఐరన్ మంచాలు కూడా సరిగ్గా లేకపోవటం, వంటగది అపర శుభ్రంగా ఉందని తెలిపారు. 120 మందికి 6 మరుగు దొడ్లు ఉన్నాయని 6 స్థానం బాత్రూంలు, సరిపడ కుడా లేవని గుర్తించారు. ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పుడే సంబధిత అధికారులు మేల్కొని తూతూ మంత్రంగా పర్యటించి మమ అనిపిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అనేక హెూమ్స్, హాస్టల్స్ కాసులకు కక్కుర్తిపడి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న అధికారులకు తెలిసిన ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అనధికారిక నిర్వహిస్తున్న వాటిని తక్షణమే ఖాళీ చేయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మీడియా వేదికగా అధికారులను డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తి ఆధారాలతో సంబధిత అధికారులు వినతి పత్రాన్ని సమర్పిస్తామని వారు స్పందించకుంటే సమరశీల పోరాటాలకు సమాయత్తం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పెందుర్తి శాఖ కార్యదర్శి ఎన్. అశిరినాయుడు, ఎన్ ఎఫ్ ఐ డబల్యు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.అరుణ, ఎ.అన్నపూర్ణ, పార్టీ సభ్యులు కె.రజినీ, రామలక్ష్మి, సూర్యనారాయణ, మణి, నరసింహ, సుధాకర్,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా మార్పుడి

**గాజువాక పెన్ పవర్ ,ఫిబ్రవరి 21**

స్టీల్ వై ఎస్ ఆర్ యూనియన్ పాయింట్ వద్ద యూనియన్ సీనియర్ లీడర్ మార్డుపూడి పరదేశి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై ఎస్ ఆర్ సి పీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా నియమితులు అయన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షులు మరియు,యూనియన్ కన్వీనర్ మార్డుపూడి పరదేశి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ పార్టీ ఆవిర్భావట నుండి పార్టీ కోసం స్టీల్ ప్లాంట్ లో వై ఎస్ ఆర్ యూనియన్ కోసం కష్టపడి పని చేసున్నాందుకు ఇలాంటి పదవులు వస్తాయని అన్నారు . పల్లేటి పెంటయ్య మాట్లాడుతూ నా కష్టాన్ని గుర్తించి వై ఎస్ ఎస్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్ నాద్ ,తిప్పల నాగిరెడ్డి,తిప్పల దేవన్ రెడ్డి ధన్యవాదములు తెలుపుతూ. రాబోయే రోజుల్లో పార్టీ కోసం మరింతగా పని చేసి పార్టీ గెలుపు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమం లో సంపంగి ఈశ్వరరావు,గోందేశీ వెంకటరమణ,గోందేశీ అప్పలరెడ్డి,పిట్టా రెడ్డి,వాసా అప్పలరెడ్డి,టేకేటి వెంకటరమణ,పిట్టా చంద్రయ్య,జి పీ ఆర్ రెడ్డి,జి ఏ రెడ్డి,,తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ కి కూటమి ప్రభుత్వం మద్ధతు

**గాజువాక పెన్ పవర్ ,ఫిబ్రవరి 21**

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న రఘువర్మ గారికి సంఘీభావం ప్రకటించిన గాజువాక నియోజకవర్గం టిడిపి. జనసేన. బిజెపి కూటమి నాయకులు మరియు కార్యకర్తలు.

నియోజకవర్గంలో, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూటమి ఉమ్మడి అభ్యర్థి రఘువర్మ విజయాన్ని కాంక్షిస్తూ గాజువాక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది,, గాజువాకలో నియోజకవర్గంలో ఉపాధ్యాయులఓట్లు , 807, ఉన్నందున మూడు పార్టీలకు చెందిన ముగ్గురు కార్యకర్తలను ప్రతీ, 30 మందికి, ఒక పీఓసీ ని నియమించి అ వార్డులో ప్రతిరోజు వారికి కేటాయించిన, 30 మందిని కలిసి ఆ ఓటును ఏపీటీఎఫ్ అభ్యర్థికి ఓట్లు పడేటట్లు కృషి చేయాలని కోరారు. గాజువాక నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో

జనసేన ఇంచార్జ్ కోన తాతారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయమని అన్నారు .గత ఉపాధ్యాయులపై గౌరవం లేకుండా వారిపై అనేక వేధింపులు మరియు దాడులకు పాల్పడిందని అన్నారు చేయించి చివరకు మద్యం షాపులు వద్ద పర్యవేక్షకులుగా ఉపాధ్యాయుల్ని వినియోగించి ఘోరంగా అవమానించిన అన్నారు ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువరన్ గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ప్రతినిధి బోండా ఎల్లజిరావు , సంఘీభావం ప్రకటించారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్లు శ్రీ బోండా జగన్. రౌతు శ్రీనివాసరావు. జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్ అనంతలక్ష్మి. టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు జనసేన నాయకులు గంధం వెంకటరావు,, , శ్రీ సోమశేఖర రౌతు గోవిందరావు కాజా శీను. శ్రీ రౌతు గోవింద రావు. టిడిపి వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు .పప్పు శంకర్రావు. బైబిల్ గాంధీ . కొవిరి హరికృష్ణ . గండికోట మాడిష్ కనకరాజు ఎంవిఎస్ చౌదరి, రాష్ట్ర టీడీపీ పరిశీలకులు. తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ పై జీవీఎంసీ అధికారులకు, ఉద్యోగులకు అవగాహన.







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** జీవీఎంసీలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యో గికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మం (పి.జి.ఆర్.ఎస్) పై పూర్తి అవగాహన కలిగి ఉం డాలని, నిర్ణీత సమయంలో సంబంధిత ప్రజా ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని జీ.వీ ఎం.సీ అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీ.వీ.ఎం.సీ ప్ర ధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జీ.వీ ఎం.సీ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు పి.జి.ఆర్. ఎస్ పై జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులకు అ వగాహనా కార్యక్రమం జీవీఎంసీ అదనపు కమి షనర్ ఎస్.ఎస్.వర్మ తో కలిసి నిర్వహించా రు. అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లా డుతూ ప్రజలకు అందిస్తున్న సేవల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి.జి. ఆర్.ఎస్ ను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు పెట్టు కున్న ఆర్జీలను / ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు పి.జి.ఆర్.ఎస్ పై ఫిర్యాదుల కొరకు అధికారు లు, ఉద్యోగులు నిర్ణీత సమయం కేటాయించి వాటిని పరిష్కరించాలని, చాలామంది ఉద్యో గులు పి.జి.ఆర్.ఎస్ పై ను నిర్లక్ష్యం వహిస్తున్నా రని, తద్వారా ప్రజా సమస్యలు నిర్ణీత సమ యంలో పరిష్కారం కావడం లేదన్నారు. అశ్రద్ధ వహించిన వారిపై ఇప్పటికే ఛార్జ్ మెమోలు జారీ చేయడం జరిగిందని, ఇకపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ ను నిర్లక్ష్యం చేసిన ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ ఆగ్ర హం గా ఉన్నారని ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పి.జి.ఆర్. ఎస్ కొరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్ర త్యేకంగా నోడల్ అధికారులు రాష్ట్రస్థాయిలో పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కారంపై నిత్యంవిచా రణ చేపడుతున్నారన్నారు. ప్రజలకు అందించ వలసిన సేవలు లో భాగంగా వారు పెట్టుకున్న అర్జీలు ఫిర్యాదులపై పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ ద్వారా నిత్యం పరిశీలిస్తూ నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఉద్యోగులకు అదనపు కమిషనర్ ఆదేశించారు.

అనంతరం అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వారంలో మూడుసార్లు సుదీర్ఘంగా నోడల్ అధికారి పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని, కాబట్టి ప్రతి అధికారి ఉద్యోగి పి.జి.ఆర్.ఎస్. నిర్లక్ష్యం వహిం చకుండా ప్రత్యేక ప్రాధాన్యతతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం విధులనునిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలను కూడా ఉద్యోగి సమస్యలుగా భావించి ప్రజలు పెట్టుకున్న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ ఆఫీసులోని పిజిఆర్ఎస్ సెల్ నుండి వ చ్చిన నిపుణులు అశోక్ పి జి ఆర్ ఎస్ కార్య క్రమం లో వెబ్ లాగిన్ అయ్యే విధానము దాని విధివిధానాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు, ఉద్యోగులకు వివరిం చారు. ఈ అవగాహన కార్యక్రమంలో, ఎగ్జామినర్ ఆఫ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, సిటీ ప్లానరు ధనుంజయ రెడ్డి, జోన ల్ కమిషనర్లు, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, ఎ.ఎం.ఓ.హెచ్ లు, డీసీపీలు,ఏసీపీలు, రెవె న్యూ అధికారులు, సూపరింటెంట్లు, మినిస్టీరి యల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఎస్ఆర్ జిల్లా వైసిపి కోశాధికారిగా కుందేరి రామకృష్ణ నియామకం



**ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన దామనపల్లి సర్పంచ్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీకి చెందిన సర్పంచ్ కుందేరి రామకృష్ణ కు రాష్ట్ర పార్టీ నాయకత్వం అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి కోశాధికారిగా నియమిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా దామనపల్లి సర్పంచ్, గూడెం కొత్తవీధి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతను గౌరవించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయటానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. కుందేరి రామకృష్ణ గూడెం కొత్తవీధి మండలంలో దామనాపల్లి పంచాయతీలో రెండు పర్యాయాలు సర్పంచ్గా పనిచేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మండలంలో అభివృద్ధి చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు.

# సెయింట్ జోసెఫ్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



**జ్ఞానాపురం పెన్ పవర్ ఫిబ్రవరి 21 :**సెయింట్ జోసెఫ్ కళాశాల లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం వారం ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ద్వితీయ భాషల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఏర్పాటైన వేడుకల్లో మాతృభాష ప్రాశస్త్యం గురించి, ఆంగ్ల భాష, రాజభాష ల ఆవశ్యకత గురించి అధ్యాపకులు డాక్టర్ నిర్మల , డాక్టర్ ఎస్ దీప్తి, డాక్టర్ కోటేశ్వర్ రావు ప్రసంగించారనిద్వితీయ భాషావిభాగ అధ్యక్షులు డాక్టర్ పీకే జయలక్ష్మి తెలిపారు. విద్యార్థినులు తమమాతృభాషలో గీతాలాపనతోపాటు కవితాపఠనం చేశారు.కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# అత్యంత పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

- **పరీక్షల నిర్వహణ,సమాచార సేకరణకు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు**
- **పదవ తరగతి పరీక్షల కంట్రోల్ రూమ్ నంబర్ 9490270788.**
- **ఇంటర్మీడియట్ పరీక్షల కంట్రోల్ రూమ్ నంబర్ 9490811813**
- **జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 21.**అల్లూరి జిల్లా రానున్న పదవ తరగతి రెగ్యులర్,ప్రైవేటు,సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలు ఇంటర్మీడియట్ రెగ్యులర్, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలను అత్యంత పకడ్బందీగా,ఎటువంటి అవకతవకలకు ఆశ్కారం లేకుండా సమర్ధవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు యాజమాన్యాల ఆధ్వర్యంలో ఉన్న 258 పాటశాలలకు చెందిన 11,766 మంది (బాలురు 5,476,బాలికలు 6,290) పదవ తరగతి పరీక్షకు హాజరు కానున్నారని అందులో తెలుగు మీడియంకు చెందిన 8,140 మంది,ఆంగ్ల మీడియంకు చెందిన 3,626 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి పరీక్షకు మరో 1,297 మంది హాజరు అవుతున్నారని వివరించారు.వీరందరికీ ఒకే సారి మార్చ్ 17 నుండి 31 వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 71 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో 18 కేంద్రాలలో ఓపెన్ స్కూల్ పరీక్షలు జరుగుతాయి అన్నారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి సమాచార సేకరణకు ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షలకు,హాల్ టికట్లకు సంబంధించిన సమాచారాన్ని 9490811813 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు (6,518 మంది ఒకేషనల్ పరీక్షలకు 1,545 మంది) ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలకు 5,335 మంది ఒకేషనల్ పరీక్షలకు 1,322 మంది కలిపి మొత్తం 15,055 మంది హాజరు కానున్నారని తెలిపారు.సార్వత్రిక విద్యా విధానంలో (ఓపెన్ స్కూల్) 1,699 మంది విద్యార్థులు హాజరు కానున్నారు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మార్చ్ ఒకటవ తేదీ నుండి 20 వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందిని ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మాత్రం మార్చ్ మూడవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతాయని, అందుకు ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ప్రశ్న పత్రాలను,జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య తరలించే విధంగా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు.ముందుగానే ప్రతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి త్రాగు నీటి సదుపాయం, మరుగుదొడ్లు,లైట్లు,ఫ్యాన్లు పరిశీలించడం జరిగిందని, నిరంతర విధ్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

ఈ పాత్రికేయ సమావేశంలో డి.ఇఓ పి.బ్రహ్మాజీ రావు,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.అప్పల రాము,సహాయ కమిషనర్ (పరీక్షలు) శశి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆటో రిక్షా డ్రైవర్స్ రోడ్ సేఫ్టీ సెమినార్

- **ప్రమాదాలు నివారణలో ఆటో డ్రైవర్లు భాగస్వామ్యం అవ్వాలి - సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి**
- **రహదారి భద్రత పై అవగహన సదసు**

**గాజువాక బీ పెన్ పవర్ ,ఫిబ్రవరి 21**

విశాఖ జిల్లా దక్షిణ నియోజకవర్గం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి. సిటీ నలుమూలల నుంచి సుమారు 300 మంది ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్రైవర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే మరో నెల నుంచి జిల్లా పరిధిలో కొత్త ఆటో కొనుగోలుదారులకు శుభవార్త తెలియజేశారు. ఇప్పటివరకు ఉన్న నిబంధనను సడలిస్తూ ఏ జిల్లాలో ఆటో కొనుక్కుంటే ఆ జిల్లాకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని తెలియజేశారు. ఇన్సూరెన్స్ లు ఏర్పాటు చేసుకోవడం వల్ల జరిగే లాభాలను తెలియపరిచారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా క్లెయిమ్ చేసుకోవాలో రోడ్డు భద్రత హెల్ప్ లైన్ నెంబర్లు ఏ విధంగా ఉపయోగించుకోవాలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్లు కూడా ప్రాతినిత్యం వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రాష్ డ్రైవింగ్ చెయ్యరాదని ఆయన అన్నారు. ప్రజా రవాణాల్లో మధ్యతరగతి కుటుంబాలకు ఆటోడ్రైవర్లు కీలకమని ప్రయాణికులతో స్నేహభావంగా పకలిసిమెలిసి నేరాలు పెరగకుండా డ్రైవర్లు సహకరించాలని కోరారు. బహిరంగ మద్యపానం నిషేధం అని ఆటోలో కూర్చొని కొంతమంది డ్రైవర్లు మద్యం సేవిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్లా యూనియన్ ప్రెసిడెంట్ గొలగానే అప్పలరాజు ( నాయుడు )ఆటో డ్రైవర్ల సమస్యలను తెలియపరిచారు. చదువుకున్న ఉపాధి లేకపోవడం వలన అసంఘటిత కార్మికులుగా రవాణా రంగంలో జీవన భృతి పొందుతున్నామని ఆటోలు అద్దెకు తీసుకుంటూ జీవన ప్రయాణం కొనసాగిస్తున్న వారు ఎంతోమంది ఉన్నారని ఆయన అన్నారు. మా రంగంపై ఆర్టీవో అధికారులు మైక్రో ఫైనాన్సర్లు కోలుకోలేని ఫైన్లు విధిస్తున్నారని ఆయన ఆవేదన ఎట్టిపరిచారు. ఆర్టిఏ తనిఖీల్లో ఫిట్నెస్ లేని వాహనాలు దొరికితే ఒక్కొక్కసారి పదివేల రూపాయలు పెనాల్టీలు వేస్తున్నారని ఈ రంగంలో జీవన ప్రమాణాలే తక్కువగా ఉన్న సమయాన్నిలో అంత పెద్ద మొత్తంలో డబ్బులు కట్టాలంటే డ్రైవర్లు పరిస్థితి అధోగతిగా మారుతుందని ఆయన తెలిపారు. ఒక్కసారి తనిఖీల్లో దొరికిన డ్రైవర్ని మందలిస్తూ మరోసారి కూడా అది రిపీట్ చేస్తే ఆ పెనాల్టీని కొనసాగించాలని అభ్యర్థన యూనియన్ తరపున చేస్తున్నామని ఆయన అన్నారు. మైక్రో ఫైనాన్సర్లు శృతిమించుతున్నారని అడ్డుగోలుగా మైక్రో ఫైనాన్స్ లు అపరాధ రుసుములు వేస్తూ డ్రైవర్ల రక్తాన్ని జలగల పిలుస్తున్నారని కొంతమంది ఫైనాన్సర్లు ఇన్ టైం కి పేమెంట్లు ఇచ్చేసిన ఎన్వోసీలు ఇవ్వకుండా పదేపదే ఏడిపిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటో ఐడెంటిఫికేషన్ నెంబర్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పోలీస్ నెంబర్లు అలాట్మెంట్ జరిగేటప్పుడు స్టేషన్ కి ఒక రంగు ఏర్పాటు చేయగలిగితే ఆ కలర్ ద్వారా ప్రమాదాలు జరిగేటప్పుడు ఐడెంటిఫికేషన్ కి ఈజీ అవుతుందని సీసీ కెమెరాల్లో కూడా ఆ రంగు కనిపిస్తుందని సుదూర ప్రదేశాలలో నుంచి ఫోటోలు తీసేటప్పుడు ప్రయాణికులు బ్యాగులు మరిచిపోయారని ఆ ఆటోలో గంజాయి తరలిస్తున్నారని ఎన్నో కథనాలు వస్తున్నాయని ఆటో డ్రైవర్లు జీవన భృతి కొనసాగించాలనుకుంటారే తప్ప నేరప్రవిత్తులో కొనసాగడానికి ఇష్టపడమని ఆయన అన్నారు. కొన్ని సందర్భాల్లో అలాంటివి గుర్తించేందుకు కూడా ఈ రంగు దూరం నుంచి చూసిన ఫలానా పోలీస్ స్టేషన్ అనే ఈజీ ఐడెంటిఫికేషన్ కి ఒక నామమాత్రపు ముద్రగ ఉపయోగపడుతుందని ఆటో కార్మికుల తరపునుంచి సిటీ పోలీస్ కమిషనర్ కి యూనియన్ ప్రెసిడెంట్ తెలియపరిచారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్ ల యూనియన్ రథసారథులు మరియు రెడ్డి శీను, అప్పారావు, మురళి, పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకల పాటి రఘువర్మని గెలిపించాలని ప్రచారం

నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :**ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫిబ్రవరి 27 వ తారీఖున జరగనున్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థ పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా జనసేన పార్టీ నగర అధ్య క్షులు మరియు విశాఖ దక్షిణ నియో జకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రభుత్వం మహి ళా కళాశాల మరియు చైతన్య కాలేజ్ లలో స మావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరి యు సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ వి ద్యావేత్తలు కూటమి ప్రభుత్వంతో ఉన్నారని భవిష్యత్తులో కూడా కలిసి నడుస్తారని కోరుకుం టూ వారిని రఘువర్మని గెలిపించాలని వంశీకృ ష్ణ శ్రీనివాస్,అనారాయ్.. జనసేన నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర కా ర్యదర్శి చీకటి రమేష్ టీచర్లకు ఓటు ఎలా విని యోగించుకోవాలో క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ ,విశాఖ ద క్షిణ వర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి గారు మరియు జనసేన నాయకులు , కాలే జ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘువర్మ గెలుపుకి కృషి చేయండి

జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి. 21 :**ఉపాధ్యాయ శాసనమండలికి జరగబోయే ఎన్ని కలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘు వర్మకి కూటమి మద్దతు ఇచ్చిందని రాష్ట్ర కో-ఆపరేటి వ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం జి ల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో విజ యనగరం టిడిపి నాయకులు ,ఉత్తర నియోజ కవర్గం ఎన్నికల పరిశీలకులు రవిశేఖర్ తో కలిసి గండి బాబ్జి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ వైసి పి ప్రభుత్వం హయాంలోనే పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో టిడిపిని గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం హ యాంలో జరుగుతున్న ఎన్నికలలో కూటమి మద్దతు ఇస్తున్న పాకలపాటి రఘువర్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి భరత్ జిల్లా నాయకులు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు శ్రీకాంత్ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం సెప్టెంబర్ 21** తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2, సచివాలయం 9 పరిధిలో అదనపు అంత నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాంతంలో అదనపు అంతస్తు నిర్మాణాలకు అనుమతి లేనప్పటికీ నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారింది. కూతవేటు దూరంలో సచివాలయం ఉన్నప్పటికీ అధికారులు ఈ నిర్మాణం వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు అనధికార నిర్మాణ దారునిపై చర్యలు చేపట్టాలని ఇలాంటి నిర్మాణాలకు అధికారులు రాజకీయ నాయకులు వత్తాసు పలకడం సమంజసం కాదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలి..

**– జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..**




**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూకు చెందిన పలు అంశాలపై జేసీ ఎస్.ఎస్.శోబికతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన సమస్యలన్నింటిని పీజీఆర్ఎస్ లో కాకుండా సర్వీసెస్ లో నమోదు చేయాలని అన్నారు. ఖచ్చితమైన ప్రజా సమస్యలను పీజీఆర్ఎస్ లో నమోదు చేయాలని సూచించారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన భూ ఫిర్యాదులను, పీజీఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఆ దిశగా సబ్ కలెక్టర్లు, అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. మృతి చెందిన రైతుల మ్యూటేషన్లు, న్యాయపరంగా ఎటువంటి సమస్యలు లేని భూములకు చెందిన మ్యూటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇప్పటివరకు రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన సమస్యలను ఆయా వీఆర్ఓల లాగిన్లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక భూకేసులకు సంబంధించి శిక్షణ ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సర్వీసులను ప్రారంభించిందని, జిల్లాలో రెవిన్యూ, దేవాదాయ, ఇతర సర్వీసులకు సంబంధించి ఎనాబుల్ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందబోయే సర్వీసులు ప్రజలందరికీ తెలియజేయాలని అన్నారు. ఇందుకు మండల కార్యాలయాలు, సచివాలయాల వద్ద బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. వాట్సాప్ ద్వారా అందించే సేవలపై వచ్చే వారం శిక్షణ ఉంటుందని,తద్వారా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలపై క్యూఆర్ కోడ్, ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి స్పందనను తెలుసుకుంటుందని, తద్వారా జిల్లాకు ర్యాంకులు ప్రకటించనుందని అన్నారు. కావున దీనిపై అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. అన్ని కార్యక్రమాల్లో జిల్లాను మంచి స్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి. ధర్మ చంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి పి.శ్రీరామమూర్తి, తహశీల్దారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేర్ ఎంపథీ మీట్స్ ఇంటెగ్రిటీ ప్రేరణాత్మక ప్రసంగం






కింగ్ జార్జ్ హాస్పిటల్ ,సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 21. :**కింగ్ జార్జ్ హాస్పిటల్ వేర్ ఎంపథీ మీట్స్ ఇంటెగ్రి టీ అనే అంశంపై ప్రేరణాత్మక ప్రసంగంతో కరుణా మయమైన ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహిస్తుం ది. కింగ్ జార్జ్ హాస్పిటల్ ,సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద నాయకత్వంలో,అధ్యాపకు లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ పి.జి.విద్యార్థులు మరి యు ఇంటర్న్‌ల కోసం వేర్ ఎంపథీ మీట్స్ ఇం టెగ్రిటీ అనే పేరుతో ఒక పరివర్తనాత్మక ప్రేరణా త్మక ప్రసంగాన్ని మోటివేషన్ క్లాస్ నిర్వహించిం ది. పానగల్ బ్లాక్‌లోని ఆంధ్ర మెడికల్ కాలేజ్ ఎగ్జామ్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం, కరుణా మయమైన రోగుల సంరక్షణ మరి యు నైతిక వైద్య విధానం గురించి మరింత లోతైన అవగా హనను పెంపొందించడం లక్ష్యం గా పెట్టుకుంది. బ్రహ్మకుమారీస్ సమాజ్ నుండి బి.కె. మాధురి %ం% డాక్టర్ ఎన్. రాధ, అసోసియేట్ ప్రొఫెసర్, రేడియాలజీ, ఎ.ఎం.సి, కేజీహెచ్ నిర్వహించిన ఈ ప్రేరణాత్మక సెషన్, ఆరోగ్య సంరక్షణ నిపుణుల, ముఖ్యంగా వర్ధమాన వైద్యులుపి . జి.విద్యార్థులు మరియు ఇంటర్న్‌లురోగుల సంరక్షణ యొక్క భవిష్యత్తును సూచించే వారి వైఖరిలో సానుకూల మార్పును కలిగించడంపై దృష్టి సారించింది. ఈ చర్చ వైద్య వృత్తిలో సాను భూతి మరియు సమగ్రత యొక్క కీలకమైన కూ డలిని నొక్కి చెప్పింది, ఈ అంశాలను హైలైట్ చేసింది: రోగి పరస్పర చర్యలలో నిజమైన సాను భూతిని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యత.

అన్ని వైద్య విధానాలలో స్థిరమైన సమగ్రతను నిలబెట్టడం. రోగుల సంరక్షణకు సానుకూల మరి యు కరుణామయమైన విధానాన్ని పెంపొందిం చడం. భవిష్యత్ వైద్యులను నైపుణ్యం మరియు హృదయంతో నడిపించడానికి ప్రేరేపించడం. ఈ చొరవ నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులనుమా త్రమే కాకుండా కరుణామయ సంరక్షకులను కూడా పోషించాలనే కే.జీ.హెచ్. యొక్క నిబద్ధ తను ప్రతిబింబిస్తుంది. సానుభూతి మరియు సమగ్రత విలువలను చెప్పడం ద్వారా, ఆసుప త్రి మొత్తం రోగి అనుభవాన్ని మెరుగుపరచడం మరియు నైతిక వైద్య విధాన సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రేర ణాత్మక సెషన్ ఆరోగ్య సంరక్షణ యొక్క భవి ష్యత్తును రూపొందించడంలో ఒక కీలకమైన అడుగు. మా వైద్య నిపుణులలో, ముఖ్యంగా మా %ా+% విద్యార్థులు మరియు ఇంటర్న్‌లలో ఈ ప్రధాన విలువలను నింపడం ద్వారా,వారు అ ద్భుతమైన వైద్య సంరక్షణను మాత్రమే కాకుం డా ప్రతి రోగికి నిజమైన కరుణను కూడా అంది స్తారని మేము నిర్ధారిస్తున్నాము,అని కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానం ద అన్నారు.

కింగ్ జార్జ్ హాస్పిటల్ సంపూర్ణ రోగుల సంరక్షణ మరియు నైతిక వైద్య విధానాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది.





## ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం..



**కురుపాం ,పెన్ పవర్, ఫిబ్రవరి-21,**మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఫిబ్రవరి 24 నుంచి స్వీకరిస్తామని ప్రిన్సిపల్ వి. రామలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ప్రకారం అర్హతకలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు పాఠశాలను సంప్రదించాలన్నారు.

# ఉత్తరాంధ్ర పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరీ.ఎమ్మెల్సీ గెలిపించండి





- **ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్(పిడిఎఫ్) యు టి ఎఫ్ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వండి.**
- **ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న విజయ గౌరిని గెలుపుకై కృషి**

**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 21:-**ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా యూటీఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ వృత్తిలో భాగంగాఉపాధ్యాయఉద్యమంలో అగ్ర నాయకులుగా పనిచేస్తూ విజయనగరం జిల్లా రామభద్రపురం ప్రైమరీ స్కూల్లో 1990లో ఉద్యోగం చేరి గత కొద్ది నెలలు క్రితం స్వచ్ఛంద పదవీ విరమణ చేసి పదవి ఈ నెల 27వ తేదీన జరగనున్న శాసనమండలి ఎన్నికలలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్(పిడిఎఫ్) అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరెడ్ల విజయ గౌరీ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గత 19 సంవత్సరాలుగా నిజాయితీతో నిబద్ధతతో విద్యారంగ పరిష్కరణ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. పోరాటాలకు సంఘీభావం తెలపడమే కాకుండా ప్రత్యక్షంగా పాల్గొన్న చరిత్ర పిడిఎఫ్ ఉందన్నారు. ఆ సందర్భంలోనే అందరి మద్దతుతో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగాన్ని మీ చిన్నం చేసిందని, ఉద్యోగ ఉపాధ్యాయులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించిందన్నారు. పి ఆర్ సి డి ఎల్ పై కోత విధించిందన్నారు. కొత్త ప్రభుత్వం వస్తే ఉద్యోగ ఉపాధ్యాయ ఆంక్షలు నేరవేరుతాయి అని ఆశపడ్డప్పటికీ కూటమి ప్రభుత్వం కూడా అదే వైఖరి అవలంబిస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కలిసి పోరాట చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయ అధ్యాపకులందరినీ క్రమబద్ధీకరణకు, యూనివర్సిటీ డిగ్రీ జూనియర్ కాలేజీలలో తక్షణ నియామకల కొరకు, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కొరకు, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల వ్యవస్థను యధాతథంగా కొనసాగించుట కొరకు, ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ ఏఎన్ఎంలు నియామకాల కొరకు, డిగ్రీ జూనియర్ కళాశాలలో జీవో నెంబర్ 114 అమలు , కారుణ్య నియామకాలు చేపట్టడం కొరకు, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ని అమలు కొరకు మరియు పార్ట్ టైం అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ కొరకు మరియు రెగ్యులర్ కొరకు పిడిఎఫ్ ప్రాధాన్యత అంశాలుగా ముందుకు వెళుతుందని ఆమె అన్నారు. చింతపల్లిలో పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో వెళ్లి ఉద్యోగ ఉపాధ్యాయులందరు పిడిఎఫ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా కోరెడ్ల విజయ కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె. త్రిమూర్తులు రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు శెట్టి రామకృష్ణ, సిపిఎం అల్లూరి జిల్లా కార్యవర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్, సిపిఎం మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, తాంగుల జగత్ రాయ్ పాల్గొన్నారు.

# దాకమర్రిలో క్షేత్రస్థాయి పరిశీలన కలెక్టర్





- రీ-సర్వే సమాచారాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్
- స్థానిక సచివాలయం ఆకస్మిక తనిఖీ, గ్రామంలో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆదేశాలు

**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 21** :రీ-సర్వే చేపట్టబోయే గ్రామాల్లో రైతులకు ముం దస్తు సమాచారం అందించాలని, నిబంధనల మేరకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భీమునిపట్నం మండల పరిధిలోని దాకమర్రి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను స్థానిక అధికారుల తో కలిసి ఆయన శు క్రవారం పరిశీలించారు. పొ లాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితు లను గమనించారు. అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను సేకరిం చారు. భూముల పరిరక్షణ, సరిహద్దుల గుర్తిం పు, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చేపడుతున్న ఈ ప్రక్రియకు రైతులు పూర్తి సహకారం అందించాలని, దగ్గరుండి సర్వే చే యించుకోవాలని సూచించారు. రైతుల అభి ప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అధికారు లు, సిబ్బంది ప్రక్రియను కొనసాగించాలని కలె క్టర్ పేర్కొన్నారు. స్థానిక సచివాలయం ఆకస్మి క తనిఖీ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా దాకమ ర్రి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నుంచి అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది సమయపాలన పాటి స్తున్నారా లేదా అని రికార్డులను తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నా రు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉం డాలని, వారి నుంచి వచ్చే వినతులకు త్వరితగ తిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రా మంలో పారిశు ద్ధ్య చర్యలు చేపట్టాలని ఎంపీ డీవోకు సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది పారి శుధ్ధ్య చర్యలపై దృష్టి సారించాలని, ప్రజా ఆరో గ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ పర్యటనలో ఆయన వెంట భీమునిపట్నం తహశీల్దార్ రామారావు, ఎంపీడీవో, సర్వే శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పోక్సో నిందితుడికి ఒక సంవత్సరం ఖైదు, రూ. 1000/-ల జరిమానా

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 21** :విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను లో 2019 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడువిజయనగరం జిల్లా ఎస్. కోట మండలం మరియు గ్రామానికి చెందిన వ్యక్తి నీ విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయ మూర్తి కే. నాగమణి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1000/- లు జరిమానా విధిస్తూ ఫిబ్రవరి 21న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ తెలిపారు.

విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం మరి యు గ్రామానికి చెందిన అనే వ్యక్తి 2019 సంవ త్సరంలో ఒక స్కూల్లో 9వ తరగతి చదువు తున్న ఒక మైనరు బాలికను వెంటపడుతూ నమ్మించి మోసంచేసి లైంగిక నేరానికి పాల్పడ్డా దని ఎస్.కోట పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ కె.నీలకంఠం కేసు నమోదు చేసారన్నారు. ఈ కేసులో అప్పటి ఎస్.కోట సిఐ బి.శ్రీనివాసరావు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ఎస్.కోట పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి సకాలంలో సాక్షులను, ఆధారాలను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టగా, నిందితుడిపై నేరారోపణలు రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడు వసంత రామకృష్ణకు ఒక సంవత్స రం కారాగారం మరియు రూ.1000/- ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్ట ఖజానారావు వాదనలు వినిపించగా, ఎస్.కోట ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ పి. రామ, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామ కృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చార న్నారు. పోక్సో కేసులో నిందితులకి శిక్షపడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసి క్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

## ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురైన..

విద్యార్థులను పరామర్శించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల



**పెందుర్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 21** : విశాఖ పెందుర్తి మండలంలో గత మూడు రోజుల క్రితం ఎస్వి నర్సింగ్ హోమ్ లో ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థకు గురైన విద్యార్థులను విశాఖ పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. ముందుగా గోపాలపట్నం బెహరా హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతున్న విద్యార్థులను చూసి, డాక్టర్ తో ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ అస్వస్థకు గురైన పిల్లలకు ఎటువంటి ప్రాణాపాయం లేదని మీడియా ముఖంగా తెలిపారు. జిల్లా వైద్య అధికారులతో ఈ ఘటనపై పూర్తిగా డిస్కషన్ చేశానని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ లో చేరిన విద్యార్థుల పూర్తిగా కోరుకునే విధంగా చికిత్స చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. ప్రైవేట్ ఐసీలో చికిత్స పొందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి మీరేమీ అధైర్య పడవద్దని మీ పిల్లలు పూర్తిగా కోలుకునే అంతవరకు హాస్పిటల్లోనే ఉంచి ఆరోగ్యకరంగా మీకు అప్పజెప్పిదామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే పెందుర్తిలో ఉన్న పిసిహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులు కూడా సందర్శించి తమ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇకనుండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నెలకో రెండుసార్లు ఈ హాస్టల్ ని సందర్శించి పరిశుభ్రమైన మంచినీళ్లు సదుపాయం అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అంతేకాకుండా వంటశాలలో పాత్రలు, పారిశుద్ధ్యం లోపించకుండా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లతో నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బయట ఫుడ్డిని అస్వస్థకు గురయ్యారని అందులో ఈ పది మంది పిల్లలకు ఇమ్యూనిటీ రెసిడెన్స్ పవర్ లోపించడంతో ఈ ఘటనకు దారితీసిందని ఎమ్మెల్యే పంచకర్ల అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు శ్రీకాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో 100 శాతం ఉద్యోగం కల్పించాలి.

### ఎమ్మెల్యే మత్యలింగంకు వినతి పత్రం.

### ఆదివాసి గిరిజన సంఘం.



**అరకులోయ పెన్ పవర్ 21**:ఫిబ్రవరి నెల 24 నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశంలో షెడ్యూల్ ఏరియాలో వందశాతం ఉద్యోగ ,ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వంపై ఒత్తిడి చెయ్యాలని అరకు ఎమ్మెల్యే ఆర్.మత్యాలింగంకు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ ఆధ్వర్యంలో శుక్రవారం విన్నతి పత్రం అందించారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ఫిబ్రవరీ నెల 24 నుండి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో3వంద శాతం ఉద్యోగ ,ఉపాధ్యాయ నియామక చట్టం ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో ఆమోదించి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిఓ నంబర్ 3 చట్టబద్ధత ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీపై రాష్ట్ర ముఖ్యమంత్రి అరకు ఎన్నికల సభలో ఇచ్చిన హామీప్రకరం రానున్న అసెంబ్లీ సమావేశంలో ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం ఉద్యోగ, నియామక చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచిన గిరిజన సలహా మండలి నియమించలేదని తక్షణమే గిరిజన సలహా మండలి ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియమకచట్టం, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల పై ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలో ప్రభుత్వంపై ఒత్తిడి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. 1/70 చట్టం అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశంలో చర్చించేవిధంగా ఏజన్సీ ప్రాంతంలోని (ఏమ్ ఎల్ ఏ)లందరూ ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటి పిలుపిస్తుంది ఆదివాసి గిరిజన సంఘం ఆధ్యర్యంలో ఏజేన్సీ ప్రాంత 7 గురు ఎమ్మెల్యే లందరిని అసెంబ్లీలో చర్చించేవిధంగా ఓత్తిడి చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి చిన్నబాబు,ఉపాధ్యక్షులు కె.జగన్నాధం,కె.మగ్గన్న పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా కొడుతున్న బొర్రా బెడ్డ ఉపాధ్యాయుడు.

- వారంలో రెండు రోజులు మాత్రమే హాజరు.
- ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఆందోళన చెందుతున్న తల్లితండ్రులు.

**అరకులోయ పెన్ పవర్ 21** :విధులకు డుమ్మ కొడుతున్న బొర్రా బెడ్డ ఉపాధ్యాయుడు.

చదువులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు విధులకు డుమ్మా కొడుతుండడంతో ప్రతిరోజు పడిగాపులు కాస్తూ ఆడుకుంటూ మళ్ళి ఇంటి బాట పడుతున్న విద్యార్థులు, పట్టించుకోని అధికారులు, పిల్లల చదువులు అగమ్య గోచరంగా మారుతున్నాయి. ఈ పరిస్థితి అరకులోయ మండలంలోని గన్నెల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని బొర్రబెడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్వహణే పై వ్యాఖ్యలకు ఉదాహరణగా నిలుస్తోంది. బొర్ర బెడ్డ పాఠశాల్లో సుమారు 10 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తున్నారని మిగతా రోజులు రావడం లేదని విద్యార్థులు విద్యార్దులు తల్లిదండ్రులు, స్థానికులు చెబుతున్నారు. దీంతో ప్రతీ రోజు కూడా ఉపాధ్యాయుడు కోసం ఎదురు చూసిన చిన్నారులు ఉపాధ్యాయుడు రాకపోవడంతో అక్కడే ఆడుకుంటూ మళ్ళి ఇంటి బాట పడుతున్నారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రాకపోవడంతో వారి చదువులపై ఆందోళన



చెందుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు సొంతంగా ఒక్క వాలింటర్ ను ఏర్పాటు చేసు కొని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు తన సొంత నిధులు జీతా బత్యలు చెల్లిస్తున్నారు. వాలంటీర్ కూడా సరిగా వెళ్లకపోవడంతో విద్యార్థులు భవిష్యత్ ఆందోళన కరంగా మారింది. బొర్ర బెడ్డ పాఠశాలకు నిత్యం విధులు నిర్వహించే ఉపాద్యాయుడుకు నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పలు మార్లు విద్యాశాఖ అధికారులకు గన్నెల స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించు కోవడం లేదని, వీరి మద్దతు ఉపాధ్యాయుడకు పుష్కలంగా ఉన్నాయని, గతంలో ఐదు నెలల క్రితం ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి వి. త్రినాధరావు కు వివరణ కోరగా బొర్రబిడ్డ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించగా ఆరోజు పాఠశాలలో ఉపాధ్యాయుడు ఉన్నారని, మల్లా బొర్ర బెడ్డ గ్రామ సందర్శించి స్థాయిలో విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## 26న శ్రీ నీలమ్మ వేప చెట్టు అమ్మవారి జాతరోత్సవం.



**అల్లిపురం విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 21**:.అస్సాం గార్డెన్స్ లోని శ్రీ నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం జాతర మహోత్సవాన్ని ఈనెల 26వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి చెప్పారు. 25న తోలేళ్ల మహోత్సవం జరుగుతుందని శ్రీ అమ్మవారికి నీలాభిషేకం, సారె సమర్పణ,పల్లకి సేవను కోలాటంతో జరుగుతుందని రాత్రి 8గంటలకు అగ్నిగుండాలు తొక్కే మహోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5 నుండి శ్రీ అమ్మవారికి క్షీరాభిషేకం, కుంకుమ పూజలు, దర్శనాలు ఉంటాయని సాయంత్రం 4 నుండి వరస మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.శ్రీ నీలమ్మ అమ్మవారి దేవస్థానంను అధునాతన విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్చి 9వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి దేవస్థానం వద్ద అన్న సమారాధన జరుగుతుందని ఆలయ ఈవో జీవీ రమాబాయి పేర్కొన్నారు. భక్తులు వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు ప్రీతిపాత్రులు కావాలని కోరారు.

## తడిగిరిలో పాకలోనే పాఠశాల నిర్వహణ

పాఠశాల భవనం నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 21**.మండలంలో గల కిలగాడ పంచాయతీ తడిగిరి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పదిమంది విద్యార్థులు పాకలోనే విద్యను అభ్యాసిస్తున్నారు. ప్రభుత్వాలు సంబంధించిన అధికారులు పాఠశాల భవనాలు లేని పాఠశాలలను గుర్తించి భవనాలు పూర్తిస్థాయి నిర్మాణాలు చేపట్టకపోవడంతో గిరిజన విద్యార్థులకు పాకలోనే విద్యాబుద్ధులు నేర్చుకునే దుస్థితి నెలకొంది. ప్రధాన రహదారి మార్గాన్ని దూరంగా ఉన్న తడిగిరి పాఠశాల కావటంతో అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని దాని వైపు దృష్టి సారించక పోవటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం పక్క పాఠశాల భవనం నిర్మాణం చేపట్టాలని, విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా చదువుకునేందుకు పూర్తిస్థాయి వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లితండ్రులు, స్థానికులు కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# మహిళలకు స్వయం ఉపాధిలో

- భాగముగా వారికి చేతి వృత్తులు,శిక్షణ
- కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్
- రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు,డి.జి ఏం.హెచ్ఆర్





**ములగాడ, పెన్ పవర్, ఫిబ్రవరి. 21 :** జీ.వీ.ఎం.సీ పరిధిలో 58 వార్డ్ నందు ములగాడ గ్రామం నందు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమి టెడ్ వారి సౌజన్యముతో మహిళలకు స్వయం ఉపాధిలో భాగముగా వారికి చేతి వృత్తులు, శిక్షణ తరగతులు నిర్వహించు కోవడం కోసం వారికి "కోరమాండల్ మహిళా భవన్ " నిర్మించ నున్నారు. గతములో వున్న సామాజిక భవన ము పైన మొదటి అంతస్తు ను వేయనున్నారు. ఈ భవనము నిర్మాణం నకు సుమారు 19 లక్షలు రూపాయలు కేటాయించినారు. అలాగే పిలకవాణిపాలెం గ్రామం లో 34 లక్షలు రూపా యలు తో సామాజిక భవనం మొదటి అంతస్తు కు శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన నకు ముఖ్య అతిధిగా కోరమాండల్ సంస్థ డి.జి ఏం హెచ్చర్. రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు విచ్చేసినారు. కార్యక్రమంలో కోరమాండల్ నుంచి శేషవు. వెంకటరమణ – డిప్యూటీ మేనేజర్ సి.ఎస్. ఆర్,58 వార్డ్ టీడీపీ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ రావు గారు ములగాడ గ్రామ అధ్యక్షులు ధర్మాల వేణు గోపాల రెడ్డి, పట్నాల నారాయణ రెడ్డి, గురుబిల్లి వీర వెంకట రమణ రెడ్డి, శీరపు నరసింగరావు,పురుషోత్తం,మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు. పిలకవాణిపాలెం గ్రామం నుంచి గ్రామ అధ్యక్షులు చుక్క కనక రెడ్డి, గొందేశీ సత్యనారాయణ రెడ్డి, పిలక రమణ, రాజేష్ రెడ్డి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నరవ గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యం





**పెందుర్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** విశాఖ పెందుర్తి మండలం, నరవ గ్రామం శివారులో ఒక గుర్తు తెలియని మృతదేహం పోలీసులకు లభ్యమయ్యింది. సమాచారం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ క్రమంలో పెందుర్తి సిఐ తెలిపిన వివరాలు ప్రకారం ఎవరో ముందుగానే హత్య చేసి, నిర్మానుషమైన ప్రదేశానికి తీసుకువచ్చి తగలబెట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. అర్ధరాత్రి నుండి తెల్లవారుజామున మధ్య సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుందని పెందుర్తి సీఐ తెలిపారు. మృతిచెందిన వ్యక్తి వయసు సుమారు 25 నుండి 30 సంవత్సరాలలోపు ఉంటుందని ఘటనా స్థలంలో ప్రిలిమినరీ అబ్జర్వేషన్లో చూసి చెప్పామని తెలిపారు. బైక్ మీద మృతదేహాన్ని తీసుకొచ్చి ఈ ఘటనకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. క్లోస్ టీం, డాగ్ స్క్వాడ్ తో క్లూ సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు. నరవ పరిసర ప్రాంతాల్లో నమోదైన మిస్సింగ్ కేసులు మరియు ఫిర్యాదులను త్వరగా చెక్ చేసి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఆకతాయిలు, యువకులు అధికశాతం గంజాయి సేవిస్తున్నారని స్థానికులు ఆరోపణలున్నాయి. పోలీస్ బీట్ పెట్రోలింగ్ వస్తున్న ఈ శివారు ప్రాంతాలకు వెళ్లి చూడకపోవడం వల్లే యువకులు గంజాయికి బానిసవుతున్నారని స్థానికుల అభ్యంతరాలు తెలిపారు. ఇప్పటికైనా పెందుర్తి పోలీసులను ఈ శివారు ప్రాంతంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పోలీసులు కోరుకుంటున్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారంకు పోలీసు వెల్ఫేర్ డే

- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- పోలీసు సిబ్బంది సమస్యల పట్ల సానుకూలం గా స్పందించి
- సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కా రానికి చర్యలు చేపడతానన్న
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 21. :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఫిబ్రవరి 21న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీక రించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమా నికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వె ల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరు లోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శా ఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపర మైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్త కంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు
పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దర్శించుకున్న వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు లో వెలిసి వున్న శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దర్శిం చుకున్న వాసుపల్లి మహాశివరాత్రి శుభ సంద ర్భంగా పూర్ణ మార్కెట్ దగ్గర్లో ఉన్న శ్రీ దుర్గా లమ్మ అమ్మవారు శుక్రవారము శాకంబరీ అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమ న్వయకర్త మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గారు వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని దుర్గాలమ్మ అమ్మవారు ఆశీస్సులు అందరిపై వుండాలని కోరుకుంటున్నాను ఈ యొక్క కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సువార్త రా జు, ఎర్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, మల్లబుజ్జి, రంగాల రవికుమార్, గంగాధర్, నౌషాద్, వినోద్, గండి బోయినచిన్న,టెంకి దుర్గ సాగర్, గనగళ్ల రామరాజు, అరుగుల రాజకు మార్, చింతకాయల వాసు, తదితరులు పాల్గొన్నారు

# విశాఖ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో..

**పోలీస్ యూనిఫామ్తో నకిలీ పోలీస్ హల్చల్**

**ఎన్ఏడి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** విశాఖ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పోలీస్ హల్చల్ చేశాడు. పోలీస్ యూనిఫామ్ ధరించి, నకిలీ ఐడెంటిటీ కార్డ్తో సంచరిస్తున్న విశాఖజిల్లా, బొబ్బిలి మండలానికి చెందిన బి.దుర్గారావు అనే వ్యక్తిని ప్రముఖ న్యూస్ ఛానల్లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు రవికుమార్ నకిలీ పోలీస్ని గుర్తించి పోలీసులకి అప్పచెప్పారు. విచారించిన పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయనగరం జిల్లా బొబ్బిలి మండలానికి చెందిన బి దుర్గా శ్రావణి వ్యక్తి పోలీస్ యూనిఫామ్ వేసుకొని అనుమానస్పదంగా సంచరించడంతో అనుమానంతో రిపోర్టర్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించి పట్టించారు. ఎఫ్ఐఆర్ వేసి, కేసు నమోదు చేశారు. ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అతడిపై విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలను అధికారులు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.



# అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్.

- ఆకస్మికంగా తనిఖీ చేసిన అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ.

**మండపేట. పెన్ పవర్.ఫిబ్రవరి 21 :** అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు అందరికీ ఉపయోగకరంగా ఉంటున్నాయని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డు లోని అన్నా క్యాంటీన్ ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వండి వడ్డించిన భోజనాన్ని స్వయంగా ఎమ్మెల్యే ఆరగించారు. ఈ సందర్భంగా అక్కడ అన్న క్యాంటీన్ కు వచ్చిన వారిని నాణ్యత గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అన్నం చాలా బాగుంటుందని అక్కడ తిన్నవారు ఎమ్మెల్యేకు వివరించారు. ఆహార పదార్థాల లను తిని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ కు వచ్చేవారికి నాణ్యమైన భోజనం అందివ్వాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం అక్కడ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడే అన్నా క్యాంటీన్ ల వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజల కడుపు నిండుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దీనిని నిలిపి చేసిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దీనిని



పునర్ధరించినట్టు తెలిపారు. ప్రతిరోజు ఇక్కడ ఇచ్చే ఆహారాలు నాణ్యతతో ఉండాలని తాను తరచూ ఎక్కడకు పరిశీలనకు వస్తానని చెప్పారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పాలచర్ల శిరీష్ తదితరులు ఉన్నారు.

# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ

**రాజమండ్రి, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు.



అయినా సనాతన ధర్మం అంటూ కాషాయవస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

**విజయవాడ ఫిబ్రవరి 21, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు తివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను



అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా ఇది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# వైసీపీకి సేనాని సెగ...
# పవన్ పై కామెంట్స్ కు దూరం

**విజయవాడ, ఫిబ్రవరి 21, పెన్ పవర్:**
ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు. జగన్‌తో సహా ఆయన మౌత్ పీస్‌లుగా ఉన్న నేతలంతా..సేనానిని గట్టిగా అటాక్ చేసేవారు. పవన్ రెండు పెళ్లిళ్లు చేసుకున్నారని..చంద్రబాబుకు దత్తపుత్రుడని విమర్శించేవారు. అలా పవన్‌ను ఒంటరిని చేయడం లేదా పవన్ రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తే చాలు తనదే అధికారమనే భావనలో ఉండేవారట వైసీపీ లీడర్లు.అందుకే అప్పుడు ఎక్కడికి వెళ్లినా పవన్‌పై పర్సనల్ అటాకింగ్ చేసేవారని అంటున్నారు. వైసీపీ సోషల్ మీడియాలో కూడా జనసేనానినే టార్గెట్ చేసేవారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత సేనాని సెగ ఏంటో తెలిసి వచ్చిందంటున్నారు. పవన్‌పై ఎక్కుపెట్టిన బాణాలు మిస్ ఫైర్ అయ్యాయనే అభిప్రాయానికి వచ్చారట.అందుకే ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌పై విమర్శలు తగ్గించి, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌నే టార్గెట్ చేస్తున్నారని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో పవన్‌ను ఎక్కువగా టార్గెట్ చేయడం వల్లే తమకు తీవ్ర నష్టం జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుందట. ఆ కారణంగానే జగన్ తన స్వరాన్ని సవరించారన్న టాక్ వినిపిస్తోంది.పవన్, చంద్రబాబును విడదీసి పాలిటిక్స్ ప్లే చేయాలనుకున్నారట. కానీ వైసీపీ ఎత్తులు తలకిందులు అవ్వడమే కాకుండా పవన్, చంద్రబాబు మధ్య బంధం మరింత బలపడింది. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలి తాను మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో స్కెచ్ అనుకునేవారట. అందుకే చంద్రబాబు కన్నా ఎక్కువగా పవన్ వెంట పడేవారట.కానీ జగన్ అంచనాకు భిన్నంగా ఆ ఇద్దరూ ఒక్కటవ్వడంతో అధికారం వైసీపీ చేతుల నుంచి జారిపోయిందంటున్నారు. ఎన్నికల తర్వాత కార్యకర్తలు, పలువురు నేతలతో పలుమార్లు మాట్లాడిన జగన్..పవన్ విషయంలో విమర్శల డోస్ ఎక్కువైందన్న విషయాన్ని గ్రహించారట. అందుకే ఇప్పుడు ఆయన జోలికి వెళ్లకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు విజయవాడ సబ్‌జైలుకు వెళ్లిన జగన్..మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్‌పైనే తీవ్ర విమర్శలు చేశారు. అరగంటసేపు మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌ను ఒక్కమాట కూడా ఆడలేదు. ప్రభుత్వం అరెస్టులు చేస్తుంటే పవన్ ఏం చేస్తున్నారన్న ప్రశ్న కూడా వేయలేదన్న చర్చ జరుగుతోంది. ఇది జగన్‌లో మారిన వైఖరికి ఎగ్జాంమ్‌పుల్ అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.డిప్యూటీ సీఎం హోదాలో పవన్ మాట్లాడిన తర్వాతే వైసీపీ సోషల్ మీడియా అరెస్టులు జరిగాయని, పవన్‌ను రెచ్చగొడితే రాజకీయంగా జరిగే లాభం కన్నా, నష్టమే ఎక్కువగా ఉంటోందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే తమ అధినేతకు చెప్పి..పవన్ విషయంలో సాఫ్ట్‌గా మాట్లాడాలని..అవసరమతే ఆయన ప్రస్తావన తేకపోవడమే బెటరని సూచించినట్లు తెలుస్తోంది. తమ సూచనతో జగన్ రూట్ మార్చారని పలువురు వైసీపీ లీడర్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు.జగన్ మద్దతుదారులుగా ఉన్నవారు కూడా పవన్‌కు అనుకూలంగా జపం చేస్తున్నారు. రేపోమాపో వైసీపీలో చేరబోతున్నారంటున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అయితే ఏపీకి ఆశాకిరణం పవన్ ఒక్కడేనని ఆకాశానికి ఎత్తుతున్నారు. కేంద్రం నుంచి ఏపీకి ఏది సాధించాలన్న పవన్‌తోనే సాధ్యం అవుతదని చెప్పుకొచ్చారు. ఇక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పవన్‌ను తక్కువ అంచనా వేశామని ఒప్పుకున్నారు.యూత్‌లో పవన్‌కు ఉన్న క్రేజ్..కూటమి బంపర్ విక్టరీకి ఉపయోగపడిందని కూడా చెప్పేశారు. లాస్ట్‌కు వైసీపీని వీడిన విజయసాయిరెడ్డి కూడా పవన్ పట్ల సాఫ్ట్ వాయిస్ వినిపించారు. ఇలా వైసీపీ అధినేత సన్నిహితులుగా ఉన్నవారంతా పవన్‌ను పొగుడుతున్నారు. జగన్ మాత్రం పవన్ పేరెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో సేనాని సెగ వైసీపీకి గట్టిగానే తాకిందన్న చర్చ జరుగుతోంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## ఈ చెట్టు 33 లక్షలట...

**రాజమండ్రి, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్దతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్లు ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును “సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మళ్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మళిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## లేని పోని ప్రయత్నాల్లో టీడీపీ

**కాకినాడ, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** అధికారం అనేది ఒక మత్తు లాంటిది. అందులోనూ రాజకీయాల్లో ఒక్కసారి ఆ మత్తు తలకెక్కితే ఎలాంటి పనైనా చేయిస్తుంది అంటారు తలపండిన పాలిటీషియన్లు. ఇప్పుడు తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొడవలు ఎన్నిక విషయంలో కూటమి అదే తప్పు చేస్తుందా అన్న అభిప్రాయం చాలా మందిలో కలుగుతుంది.తుని మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి. వాటిలో ఒక సభ్యుడు మృతి చెందగా ఇంకా 29 కౌన్సిలర్లు ఉంటే అవన్నీ వైసీపీకి చెందినవే. వారిలో ఇటీవల 10 మంది టీడీపీలోకి జంప్ చేశారు. మిగిలిన వారిలో 18 మందిని మున్సిపల్ చైర్మన్ సుధారాణితో సహా క్యాంపులో ఉంచారు వైసీపీ నేతలు. లేకుంటే వారిని అధికార పార్టీ తమ వైపు లాగేస్తారనేది వారి భయం. తిరుపతిలో జరిగింది అదే. ఇప్పుడు అదే వ్యూహంతో పదేపదే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా నాలుగోసారి కూడా అదే జరిగింది. ఎన్నిక జరపాలంటే కనీసం 14 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ ఆసంఖ్య ఎప్పుడు 10 దాటడం లేదు. వారు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి జంపు చేసిన వారే. మరోవైపు తమకు అన్యాయం జరుగుతుందంటూ వైసిపి కీలక నేతలైన ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, కన్నబాబు, దాడిశెట్టి రాజా, ముద్రగడ పద్మ నాభం లాంటివారు పిలుపునిచ్చిన చలో తుని కూడా ఆగిపోయింది. దీంతో తుని పరిసర ప్రాంతాల్లో మంగళవారం అంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం జనాల్లో ఇదే టాపిక్ పై చర్చ మొదలైంది. ఆల్మోస్ట్ రాష్ట్రంలో ఏకపక్షంగా అధికారంలో ఉంది కూటమి. మరో ఒకటి రెండేళ్లలో మున్సిపాలిటీలు వాళ్ళ వశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మాత్రం దానికి అనవసరమైన ఇగోలకి టిడిపి వెళ్తుందా అన్న చర్చే సోషల్ మీడియాలో ఎక్కువగా జరుగుతోంది. ఈ నెపాన్ని తునిలో దశాబ్దాలపాటు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన యనమల రామకృష్ణుడుపై పెడుతున్నారు. 2024 ఎన్నికల ప్రచారాన్ని గుర్తు చేసుకుంటే వైసీపీ అధినేత నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్లోగన్ కళ్ళ ముందు కదలాడుతుంది. “వైనాట్ 175” అంటూ చేసిన హడావుడి మామూలుది కాదు. అసెంబ్లీలోని మొత్తం సీట్లు తమకే రావాలన్నది ఆయన స్లోగన్. అంటే అసలు సభలో ప్రతిపక్షమే ఉండొద్దా అని అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయ్. దాన్ని అహంకారంగా ప్రచారం చేసిన అప్పటి ప్రత్యర్థులు ఇప్పుడు తాము కూడా అదే బాటలో ఉండడాన్ని ప్రజాస్వామ్యవాదులు తప్పు పడుతున్నారు. రాజకీయాల్లో అనవసరమైన ఇగోలతో వివాదాలు సృష్టించడం వల్ల అవతల పార్టీకి ప్రజల్లో సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందనేది ఎనలిస్ట్‌ల అభిప్రాయం. దానికి గడచిన ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని వారు అంటున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## 55 మంది డాక్టర్ల తొలగింపు

**విజయవాడ, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** ఏపీలో ఏకంగా 55 మంది ప్రభుత్వ వైద్యులను విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 78 మందిలో 23 మంది ప్రభుత్వానికి సరియైన సమాధానం ఇవ్వగా, మిగిలిన వారిని విధుల నుండి తొలగించారు. ఒకేసారి భారీ సంఖ్యలో వైద్యులను తొలగించడం వెనుక పెద్ద కారణమే ఉంది. అదేమిటో తెలుసుకుందాం.కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, సెలవు పెట్టకుండా కొందరు వైద్యులు విధులకు డుమ్మా కొడుతూ.. వేతనాలు పొందుతున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ఏకంగా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ప్రభుత్వం పలు మార్లు వైద్యులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. మొత్తం 78 మంది వైద్యులు విధులకు గైర్హాజరు అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిలో కొందరు ప్రొఫెసర్ లు కాగా, మరికొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కావడం విశేషం. రోగులకు సేవలు అందించాల్సిన వీరు, విధులకు గైర్హాజరు కావడంపై లోకాయుక్తతో పాటు ప్రభుత్వం సీరియస్ గా పరిగణించింది.దీనితో 78 మంది ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు 23 మంది స్పందించి సరియైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన వారు సమాధానం ఇవ్వక పోవడంతో మరోమారు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ నోటీసులకు కూడా ఎటువంటి సమాధానం ఇవ్వక పోవడంతో, చేసేదేమి లేక ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. షోకాజ్ నోటీసులకు స్పందించని 55 మందిని విధుల నుండి ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు 55 మందిని తొలగించినట్లు లోకాయుక్తకు ప్రభుత్వం సమాచారం అందజేసింది.కాగా ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసి, రోగులకు ఇబ్బంది కలగకుండా చూసేలా ప్రభుత్వం కృషి చేయనుంది. మొత్తం మీద 2023లో అందిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త తీసుకున్న చొరవతో విధులకు గైర్హాజరు అవుతున్న 55 మందిని విధుల నుండి తొలగించడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకున్నారని, ఇలాంటి వైద్యులపై ప్రభుత్వం ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యుడు దేవుడితో సమానంగా భావించే సమాజంలో ఉంటూ.. విధుల పట్ల అశ్రద్ధ వహించే వైద్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ఇప్పుడు వినిపిస్తోంది. అసలే రానున్నది ఎండా కాలం. వడదెబ్బ సోకే అవకాశాలు ఎక్కువ. అలాగే పలు రకాల వ్యాధుల భయం కూడా ప్రజల్లో ఉన్న పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య శాఖ వైద్యశాలల తీరుతెన్నులపై ఓ నిఘా ఉంచాలని, అర్హత లేకుండా వైద్యం చేసే వ్యక్తులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఆస్ట్రేలియాతో తొలి మ్యాచ్.. ప్లేయింగ్ 11 ప్రకటించిన ఇంగ్లాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్ తొలి మ్యాచ్ కు సిద్ధమవుతుంది. శనివారం (ఫిబ్రవరి 22) ఆస్ట్రేలియాతో తొలి మ్యాచ్ ఆడనుంది. లాహెూర్‌లోని గడాఫీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. టోర్నమెంట్ లో ఇది నాలుగో మ్యాచ్ కాగా.. ఇరు జట్లకు ఇదే తొలి మ్యాచ్. గ్రూప్ బి లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాతో పాటు సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ జట్లు కూడా ఉన్నాయి. రెండు జట్లు పటిష్టంగా ఉండడంతో ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది. మ్యాచ్ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగుతుంది.

ఈ మ్యాచ్ కు ఒక రోజు ముందు ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ 11 ప్రకటించింది. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ ఓపెనింగ్ చేస్తారు. మూడో స్థానంలో ఇంగ్లాండ్ జేమీ స్మిత్ కు అవకాశం ఇచ్చింది. జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ వరుసగా నాలుగు, ఐదు, ఆరో స్థానంలో బ్యాటింగ్ కు వస్తారు. బ్యాటింగ్ ఆల్ రౌండర్ గా లియామ్ లివింగ్‌స్టోన్, బౌలింగ్ ఆల్ రౌండర్ గా బ్రైడాన్ కార్స్ తుది జట్టులో అర్హత సాధించారు. ఫాస్ట్ బౌలర్లుగా జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ లు ఎంపికయ్యారు. ఏకైక స్పిన్నర్ గా ఆదిల్ రషీద్ ప్లేయింగ్ 11 లో కొనసాగుతాడు.

ఇటీవలే కాలంలో వన్డేల్లో ఇంగ్లాండ్ ప్రదర్శన ఏమీ బాగాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ తో వన్డే సిరీస్ 0-3 తేడాతో క్లీన్ స్వీప్ అయింది. జట్టులో స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ ఎవరూ కూడా నిలకడగా రాణించలేకపోతున్నారు. మరోవైపు ఆస్ట్రేలియా కూడా శ్రీలంకపై తాజాగా వన్డే సిరీస్ ను 0-2 తేడాతో కోల్పోయింది. పైగా స్టార్ బౌలర్లు కమ్మిన్స్, హేజల్ వుడ్, స్టార్క్ ఆ జట్టులో లేరు. దీంతో కంగారూల జట్టు కూడా బలహీనంగా కనిపిస్తుంది.

**ఆస్ట్రేలియాతో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి ఇంగ్లాండ్ తుది జట్టు:**
ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్) , జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్

# బంగ్లాను వణికించాడు: స్టార్క్‌ను వెనక్కి నెట్టి షమీ ఆల్ టైం రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ తో దుబాయ్ వేదికగా గురువారం (ఫిబ్రవరి 20) జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ లో టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ అదరగొట్టాడు. ఐదు వికెట్లు పడగొట్టి బంగ్లాను వణికించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో షమీ వన్డేల్లో తన 200 వికెట్లను పూర్తి చేసుకున్నాడు. జేకర్ అలీ వికెట్ తో షమీ ఈ ఘనత అందుకున్నాడు. దీంతో స్టార్క్ తర్వాత వన్డేల్లో ఫాస్టెస్ట్ 200 వికెట్లు తీసుకున్న రెండో బౌలర్ గా నిలిచాడు. వన్డేల్లో వేగంగా 200 వికెట్లు తీసుకున్న రికార్డ్ స్టార్క్ పేరిట ఉంది.

102 ఇన్నింగ్స్ ల్లో స్టార్క్ ఈ ఘనతను అందుకున్నాడు. మరోవైపు షమీ 104 ఇన్నింగ్స్ ల్లో 200 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ సక్లైన్ ముస్తాఖ్ సరసన చేరాడు. బంతుల పరంగా వేగంగా 200 వికెట్లు పడగొట్టిన రికార్డ్ మాత్రం షమీ దక్కించుకున్నాడు. 200 వికెట్లు తీసుకోవడానికి షమీకి 5126 బంతులు అవసరం కాగా.. స్టార్క్ 5240 బంతుల్లో ఈ ఘనత సాధించాడు. సక్లైన్ ముస్తాఖ్, బ్రెట్ లీ, బోల్ట్ వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. ఐసీసీ టోర్నమెంట్స్ లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్ గాను షమీ మరో రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకు షమీ ఐసీసీ టోర్నీల్లో 60 వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియా మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్ (59) ను వెనక్కి నెట్టాడు. 2023 వన్డే వరల్డ్ ఫైనల్లో చివరి ఐసీసీ టోర్నీ ఆడిన షమీ.. 14 నెలల తర్వాత రీ ఎంట్రీ లో అదరగొట్టాడు. తనకు బాగా కలిసొచ్చిన ఐసీసీ టోర్నీలో వికెట్ల వర్షం కురిపించాడు. 34 ఏళ్ళ షమీ ఓవరాల్ గా టెస్ట్ క్రికెట్ లో 229.. వన్డేల్లో 202.. టీ20ల్లో 27 వికెట్లు పడగొట్టాడు.

# దంచికొట్టిన సఫారీలు.. ఆఫ్ఘనిస్తాన్ ముందు భారీ లక్ష్యం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీని సౌతాఫ్రికా గ్రాండ్ గా ప్రారంభించింది. కరాచీ నేషనల్ స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్ తో జరుగుతున్న మ్యాచ్ లో బ్యాటింగ్ లో దుమ్ములేపింది. ఆఫ్గన్ బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తూ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(103: 106 బంతుల్లో.. 7 ఫోర్లు, సిక్సర్) సెంచరీతో పాటు కెప్టెన్ బవుమా(58), రాస్సీ వాన్ డెర్ డస్సెన్(52),ఐడెన్ మార్క్రామ్(52) హాఫ్ సెంచరీలతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 315 పరుగుల భారీ స్కోర్ చేసింది.ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. ఆరంభంలోనే ఆ జట్టు వికెట్ కోల్పోయింది. టోనీ డి జోర్జి 11 పరుగులు చేసి నబీ బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ దశలో కెప్టెన్ ఓపెనర్ రికెల్టన్, బవుమా ఇన్నింగ్స్ ను ముందు తీసుకెళ్లారు. ఆఫ్గన్ బౌలర్లను ఈజీగా ఆడిస్తూ భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రెండో వికెట్ కు ఏకంగా 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారీ స్కోర్ కు బాటలు వేశారు. ఈ క్రమంలో వీరిద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. హాఫ్ సెంచరీ తర్వాత బవుమా(58) ఔటైనా.. వాన్ డెర్ డస్సెన్ సహకారంతో రికెల్టన్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మిల్లర్ విఫలమైనా డస్సెన్, మార్కరం హాఫ్ సెంచరీలతో సౌతాఫ్రికా స్కోర్ బోర్డును 300 పరుగులు దాటించారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో మహమ్మద్ నబీ రెండు వికెట్లు పడగొట్టాడు. ఫరూఖీ, ఒమర్జాయ్, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.



ఎరుపు రంగులో పూనమ్ బజ్వా వాలెంటైన్స్ డే సొగసు

# కీర్తి ఇక గ్లామర్ టచ్చింగులే.. ఎందుకంటే..?

మహానటి కీర్తి సురేష్ పెళ్లి తర్వాత కెరీర్ పరిస్థితి ఏంటన్నది తెలియాల్సి ఉంది. ఇన్నాళ్లు సౌత్ లో కథానాయికగా మెప్పించిన అమ్మడు బేబీ జాన్ తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో కీర్తి సురేష్ ఎప్పుడు లేని విధంగా గ్లామర్ షోతో అదరగొట్టేసింది. ఇన్నాళ్లు సౌత్ లో స్కిన్ షోకి కాస్త మొహమాట పడిన కీర్తి సడెన్ గా బీ టౌన్ వెళ్లగానే తన పంథా మార్చేసింది. బాలీవుడ్ లో కేవలం యాక్టింగ్ తోనే మెప్పించడం అన్నది చాలా కష్టం. అందుకే అక్కడికి వెళ్లిన భామలంతా కూడా గ్లామర్ క్వీన్ గా మారుతుంటారు. బేబీ జాన్ కోసం కీర్తి చేసిన థై షో స్పెషల్ డిస్కషన్ కి దారి తీసింది. ఐతే పెళ్లి తర్వాత మామూలుగా అయితే ఏ హీరోయిన్ అయినా గ్లామర్ షో తగ్గిస్తారు. కానీ కీర్తి మాత్రం రివర్స్ లో ఆఫ్టర్ మ్యారేజ్ రెచ్చిపోతుంది. ఈ తికమక కాస్త కన్ ఫ్యూజ్ గానే ఉన్నా ఇదంతా కీర్తి సురేష్ ఒక ప్లాన్ ప్రకారమే చేస్తుందని తెలుస్తుంది.కీర్తి సురేష్ ప్లాన్ ప్రకారం పెళ్లైన తర్వాత ఆఫర్లు కష్టంగా ఉంటాయి. ముఖ్యంగా గ్లామర్ షో చేయాల్సి వస్తుంది. అదే ముందుగానే గ్లామర్ షోకి రెడీ అనే హింట్ ఇస్తే అన్ని రకాల పాత్రలు వస్తాయి. ఈ విషయాన్ని కనిపెట్టిన అమ్మడు బేబీ జాన్ లో అందాలతో అదరగొట్టేసింది. కీర్తి సురేష్ ఈ నయా ప్లాన్ ఆమెకు ఏమేరకు మైలేజ్ తెచ్చి పెడుతుందో చూడాలి.



ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో రెండు సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి రివాల్వర్ రీటా కాగా మరోటి కన్నివేడి. ఇవే కాదు బేబీ జాన్ లో అమ్మడి గ్లామర్ షో చూసిన బాలీవుడ్ మేకర్స్ కీర్తి సురేష్ కి ఆఫర్లు ఇస్తున్నారట. సౌత్ లో మహానటి గా మెప్పించి నేషనల్ అవార్డు సైతం దక్కించుకున్న కీర్తి సురేష్ నార్త్ ఆడియన్స్ కోసం మాత్రం తన అందాల ప్రదర్శనకు రెడీ అయ్యింది. బేబీ జాన్ అమ్మడికి అంత ఎంకరేజింగ్ ఇవ్వకపోయినా బాలీవుడ్ నుంచి బాగానే అవకాశాలు అందుకుంటుందని టాక్. ఇక అమ్మడి తెలుగు సినిమాల విషయానికి వస్తే చిరంజీవి తో భోళా శంకర్ తో ఫ్లాప్ ఫేస్ చేసిన అమ్మడు మరో ఛాన్స్ అందుకోలేదు. ఐతే తెలుగులో ఎలాంటి ఆఫర్ వచ్చినా అమ్మడు రెడీ అనేస్తుంది.



తెలుగు అమ్మాయిగా ప్రగ్యా జైస్వాల్ నటించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com